నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్
1
సోమవారం | 16 సెప్టెంబర్ 2024 | www.navatelangana.com

వినాయక మండపాలను దర్శించుకున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-పటాన్‌చెరు



వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని పటాన్‌చెరు పట్టణంతో పాటు మండలంలోని ఇంద్రేశం గ్రామాల పరిధిలో ఏర్పాటుచేసిన వివిధ వినాయక మండపాలను పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆదివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మండపాల వద్ద ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలను ప్రారంభించారు. గణనాథుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ప్రశాంత వాతావరణంలో నిమజ్జన కార్యక్రమాలు నిర్వహించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వినాయక పూజాలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ-కల్హేర్



ఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి తన సొంతగ్రామమైన ఖానాపూర్(కె)లో సాగర్స్ యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన వినాయక మండపంలో ఆదివారం జరిగిన పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. నియోజకవర్గ ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని.. రైతులకు పంటలు బాగా పండాలని కోరుకున్నారు. అనంతరం సాగర్స్ యూత్ అసోసియేషన్ సభ్యులు మాజీ ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ అంజయ్య సాగర్, మాజీ సర్పంచ్ గోపాల్ రెడ్డి, ఉప్పరి మోహన్ సాగర్, రికార్డ్ అసిస్టెంట్ సాయిలు సాగర్, మాజీ ఉప సర్పంచ్ మానిక్ ప్రభు, దాడెంపల్లి సాయిలు, సాగర్స్ యూత్ సభ్యులు సాయిబాబు సాగర్, ప్రశాంత్ సాగర్ తదితరులు, పాల్గొన్నారు.

మృతురాలికి మాజీ ఎమ్మెల్యే నివాళ్లు

నవతెలంగాణ-కల్హేర్



నిజాంపేట మండలంలోని మునిగేపల్లి గ్రామానికి చెందిన తాజా మాజీ ఉపసర్పంచ్ నాయికోటి దుర్గయ్య భార్య పెంటవ్వ అనారోగ్యంతో శనివారం రాత్రి మరణించింది. ఈ విషయం తెలుసుకున్న నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్‌రెడ్డి ఆదివారం పెంటవ్వ భౌతికాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయనతోపాటు తాజా మాజీ జెడ్పీటీసీ నర్సింహ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు రాంసింగ్, తాజా మాజీ సర్పంచ్ నవాబ్ పటేల్, నిజాంపేట్ తాజా మాజీ సర్పంచ్ జగదీశ్వర చారీ, నిజాంపేట్ తాజా మాజీ ఉప సర్పంచ్ రాంచందర్ రావు, నాయకులు ఉన్నారు



చదువుకుంటేనే సమాజంలో గుర్తింపు

నవతెలంగాణ-మునిపల్లి

ప్రతి విద్యార్థి అంకిత భావంతో చదివితేనే ఉన్నత పదవులు పొందుతారని.. పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో అప్పటి తాటిపల్లి జడ్పీహెచ్ఎస్ ప్రధాన ఉపాధ్యాయులు మేళాసంఘం నరసయ్య అన్నారు. బుదేరా చౌరస్తా సమీపంలోని ఓ ఫంక్షన్ హాల్లో 2008 - 2009 పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. రిటైర్మెంట్ అయిన ప్రధానోపాధ్యాయులు నర్సింలు మాట్లాడుతూ.. సమాజంలో గుర్తింపు రావాలంటే చదువుకుంటేనే వస్తుందన్నారు. ప్రతి విద్యార్థి, విద్యార్థి దశలోని చదువుపై దృష్టి పెట్టాలని కోరారు. గత జ్ఞాపకాలను గుర్తు చేసుకుని ఎవరికి ఒకరు ఆలింగణం చేసుకోవడమే కాకుండా వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.

పీఆర్‌టీయూ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులుగా మానయ్య



నవతెలంగాణ-జోగిపేట

సంగారెడ్డి జిల్లా పీఆర్‌టీయూ అధ్యక్షులుగా ఆకుల మానయ్యను ప్రకటిస్తున్నట్టు ఎమ్మెల్సీ రఘోత్తం రెడ్డి ప్రకటించారు. ఈ మేరకు ఆదివారం జరిగిన సంగారెడ్డి జిల్లా కార్యవర్గ సమావేశంలో ఏకగ్రీవంగా ప్రకటించారు. ఇప్పటివరకు జిల్లా అధ్యక్షునిగా ఉన్న లక్ష్మణ్‌ను రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నిక కావడంతో జోగిపేటకు చెందిన సీనియర్ నాయకుడు మానయ్యను ఏకగ్రీవంగా ఆమోదం తెలుపుతూ ప్రకటించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ.. గీత గోవిందా జిల్లాలో ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ధనవంతు కృషి చేస్తానన్నారు. తనపై నమ్మకం ఉంచి జిల్లా అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన ప్రతీ ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.



ఘనంగా గణనాథుని నిమజ్జనం

నవతెలంగాణ-న్యాల్‌కల్

మండల వ్యాప్తంగా ఆదివారం రోజున 33 వినాయకుడి నిమజ్జనాలు చేశారు. కోలాటాలతో, ఊరేగింపుగా ఆటపాటలతో నిమజ్జనాలు ఆసక్తిగా జరిగాయి. లడ్డూ వేలంపాటలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని.. హెూరాహెూరిగా పోటీపడ్డారు. సమీప నారింజ మంజీరా ప్రాజెక్టులో గణనాథులను నిమజ్జనం చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా రూరల్ సీఐ హనుమంతు పలు గ్రామాల్లో భద్రతా చర్యలు తీసుకున్నారు.

నేటితరానికి రాజకీయ దిక్సూచి సీతారాం ఏచూరి

అయినాపూర్‌లో ఏచూరి సంతాప సభ



నవతెలంగాణ-కొమురవెల్లి


నేటి తరం యువకులకు రాజకీయ దిక్సూచి సీతారాం ఏచూరి అని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి అన్నారు. ఆదివారం అయినాపూర్‌లో సీపీఐ(ఎం) గ్రామ శాఖ ఆధ్వర్యంలో సీతారాం ఏచూరి సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం శెట్టిపల్లి సత్తిరెడ్డి మాట్లాడుతూ సీతారాం ఏచూరి జాతీయ రాజకీయాల్లో సీపీఐ(ఎం) జాతీయ కార్యదర్శిగా, రాజ్యసభ సభ్యుడుగా క్రియాశీలకమైన పదవుల్లో అత్యుత్తమమైన నాయకుడిగా చురుకైన పోరాటం చేశారన్నారు. తనదైన శైలిలో అధికార పార్టీపై ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు నిర్వహించి పార్లమెంటులో అనేక చట్టాలు తేవడానికి కృషి చేశారని గుర్తు చేశారు. భవిష్యత్తులో కమ్యూనిస్టు కార్యకర్తలు సీతారామ్ ఏచూరి ఆశయ సాధన కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు తాడూరి రవీందర్, తేలు ఇస్తారి, వులంపల్లి సాయిలు, పాశం చంద్రయ్య, ఎండి గోరెమియ, పుట్టబాల నారాయణ, చెక్క ఉప్పలయ్య, కిష్టయ్య, కిషన్, రవి తదితరులు పాల్గొన్నారు

ప్రమాదవశాత్తు బాలుడు మృతి

అడుకుంటూ చెరువులో పడిపోయిన ఘటన

నవతెలంగాణ-దుబ్బాక రూరల్

చెరువు గట్టున అడుకుంటూ ప్రమాదవశాత్తు చెరువులో పడి బాలుడు మృతి చెందిన సంఘటన దుబ్బాక మండల పరిధిలోని అప్పనపల్లి గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. దుబ్బాక ఎస్ఐ గంగరాజు తెలిపిన వివరాల ప్రకారం కొమురవెల్లి మండలం గౌరయపల్లి గ్రామానికి చెందిన బండి నవీన తన పుట్టింట్లో జరిగే దేవుని పండగ కోసం రెండు రోజుల క్రితం పిల్లలతో వచ్చింది. ఊరి చెరువు వద్దకు తన తల్లి, మరదలుతో కలిసి బట్టలు శుభ్రపర్చడానికి వెళ్తుండగా ముందుగా వారి వెంట వచ్చిన సాయికి తల్లి స్నానం చేయించి బయట ఆడుకోమని చెప్పింది. దీంతో సాయి చెరువు గట్టుపై



ఆడుకుంటూ ప్రమాదవశాత్తు చెరువు నీటిలో పడి మునిగిపోయాడు. సాయి కనిపించకపోవడంతో తన తమ్ముడు స్వామికి నవీన ఫోన్ చేసి విషయం చెప్పడంతో చెరువులో గాలింపు చేపట్టగా శవమై కనిపించాడు. మృతుడి తల్లి నవీన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని ఎస్ఐ తెలిపారు.



పంచాయతీల్లో..
ఎన్నికల సందడి



- ముసాయిదా ఓటర్ల జాబితాలు విడుదల
- 14 నుంచి 21 వరకు అభ్యంతరాల స్వీకరణ
- 18న రాజకీయ పార్టీలతో కలెక్టర్ల సమావేశం
- విజయావకాశాలకనుకూలంగా వార్డుల వారిగా ఓటర్ల జాబితాలు
- గణేష్ ఉత్సవాల్లో ఆశావాహుల అడావుడి

జిల్లా	పంచాయతీలు	వార్డులు
మెదక్	469	4082
సంగారెడ్డి	649	5778
సిద్దిపేట	499	4476

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించేందుకు కసరత్తు షురూ చేసింది. ఎన్నికల షెడ్యూల్ వెలువడే సమయంలో కుల గణన సమస్య ముందుకొచ్చింది. మూడు నెళ్ల సమయంలో రాష్ట్రంలో కుల గణన పూర్తి చేయాలని న్యాయ స్థానంతో పాటు ప్రభుత్వం పేర్కొంది. కుల గణన ప్రక్రియ పూర్తయ్యాక రిజర్వేషన్లు మారుతాయనే చర్చ సాగుతున్నా ఆయా సామాజిక వర్గాల్లోని నాయకులు పోటీకి సన్నద్ధమవుతున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో 1615 గ్రామ పంచాయతీలున్నాయి. వీటిల్లో కొన్ని అవుటర్ రింగ్ ఆవరణలో ఉన్న గ్రామాల్ని మున్సిపాలిటీల్లో విలీనం చేశారు. అవి పోను మిగతా పంచాయతీలకు ఎన్నికలు జరగాలి. సంగారెడ్డి జిల్లాలో 647 గ్రామ పంచాయతీలు, 5778 వార్డులున్నాయి. మెదక్ జిల్లాలో 469 గ్రామ పంచాయతీలు, 4082 వార్డులు, సిద్దిపేట జిల్లాలో 499 గ్రామ పంచాయతీలు, 4476 వార్డులున్నాయి.

ఓటర్ల జాబితాలపై అభ్యంతరాల స్వీకరణ

ఇప్పటికే ఆయా గ్రామ పంచాయతీల్లో ముసాయిదా ఓటర్ల జాబితాల్ని విడుదల చేశారు. గత ఎన్నికల ఓటర్ల జాబితాను బేష్ చేసుకుని గ్రామాల్లో వార్డుల వారిగా జాబితాలను విభజించారు. గ్రామంలోని మొత్తం ఓటర్లను ఉన్న వార్డుల వారిగా విభజించి జాబితాల్ని వార్డుల వారిగా తయారు చేసి విడుదల చేశారు. అట్టి జాబితాల్ని గ్రామ పంచాయతీ బోర్డుల్లో ఉంచడమే కాకుండా రాజకీయ పార్టీల ప్రతినిధులకు కూడా చేరవేశారు. అట్టి జాబితాల్లో పేర్లు, వివరాలపై ఏమైన అభ్యంతరాలుంటే ఈ నెల 14 నుంచి 21 వరకు స్వీకరిస్తారు. పేర్లు, పోటో, వయసు, పోలింగ్ స్టేషన్, వార్డుల వివరాల్లో ఏమైన సవరణలు ఉంటే వాటిని సరిచేసేందుకు అభ్యంతరాలను తీసుకుంటారు. ఈ నెల 18న అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో మూడు జిల్లాల కలెక్టర్లు ప్రత్యేకంగా సమావేశం నిర్వహిస్తారు. అందులో ముసాయిదా ఓటర్ల జాబితాలపై చర్చిస్తారు. రాజకీయ పార్టీల సూచనలు, అభిప్రాయాల్ని తీసుకున్న తర్వాత చేర్పులు, మార్పులపై నిర్ణయం తీసుకుంటారు.

ఓటర్ల జాబితాల తయారీలో చక్రం తిప్పిన ఆశావాహులు

గ్రామాల్లోని ఓటర్లను వార్డుల వారిగా విభజించి జాబితాలు తయారు చేశారు. బీఎల్ఓల ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి, ప్రత్యేక అధికారి, ఎంపీడీఓలు సమన్వయంలో ముసాయిదా జాబితాల్ని తయారు చేయాలి. అయితే గ్రామాల్లో మాజీ వార్డు మెంబర్లు, కొత్తగా పోటీ చేయాలని బావిస్తున్న ఆశావాహులు వార్డుల వారి జాబితాల తయారీలో చక్రం తిప్పారు. వార్డుల వారిగా ఓటర్లను విభజించే విషయంలో తమకు అనుకూలమైన ఓటర్లను ఒక చోట ఉండేలా చూశారు. వార్డులో ఉండాల్సిన ఓటర్ల సంఖ్యలో మార్పులు చేయకుండా ఇండ్లను మార్పు చేయడంతో ఓలుపుకు అనుకూలంగా ఉండేట్లు చూసుకున్నారు. ముఖ్యంగా మాజీ వార్డు మెంబర్లు మరో సారి పోటీ చేయాలంటే రిజర్వేషన్ అనుకూలంగా రావడంతో పాటు గెలుపుకు అనుకూలమైన ఓటర్లు వార్డుల్లో ఉండేలా చూశారు. అధికార పార్టీ నేతలు సైతం ఎంపీడీలో, బీఎల్ఓలు, కార్యదర్శులపై వత్తిడి తెచ్చి అనుకూలంగా జాబితాల్ని రూపొందించేలా చేశారు.

పల్లెల్లో పంచాయతీ ఎన్నికల సందడి నెలకొంది. కుల గణన ప్రక్రియకు మరో మూడు నెళ్ల సమయం పట్టే అవకాశమున్నా ఇప్పటి నుంచే పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసే ఆశావాహుల అదావుడి మొదలైంది. ప్రస్తుత రిజర్వేషన్లు మారుతాయనే చర్చ జోరుగా సాగుతున్నా ఆయా రిజర్వేషన్లకు అనుగుణంగా ఇద్దరు ముగ్గురు పోటీ చేసేందుకు సన్నద్ధం చేసుకుంటున్నారు. ఇప్పటికే గ్రామ పంచాయతీల్లో వార్డుల వారిగా ఓటర్ల ముసాయిదా జాబితాలను అధికారులు విడుదల చేశారు. ఓటర్ల జాబితాలపై ఏమైన అభ్యంతరాలుంటే సవరణల కోసం సమయమిచ్చారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశమయ్యాక కలెకర్టర్లు తుది జాబితాలను వెలువరించనున్నారు. వార్డు సభ్యులుగా పోటీ చేయాలనుకున్న ఆశావాహులు ఇప్పటికే ఓటర్ల జాబితాల తయారీలో చక్రం తిప్పి తమకు అనుకూలమైన ఓటర్లతో వార్డు ఉండేలా చూశారు. పోటీ చేయాలనుకుంటున్న ఆశావాహులు వినాయక ఉత్సవాల్లో సందడి చేస్తున్నారు.

వినాయక ఉత్సవాల్లో సందడి

వినాయక ఉత్సవాలు ముగింపుకు చేరాయి. 17న నిమజ్జన కార్యక్రమం జరగనుంది. ఇప్పటికే వినాకయ మండపాల్లో అన్నధానం, ఇతర సాంస్కృతిక, సాహిత పరమైన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. విగ్రహాల్ని నెలకొల్పిన కాలనీ, బస్తీ వాసుల కంటే కూడా ఆ ప్రాంతంలోని రాజకీయ నాయకుల సందడి ఎక్కువైంది. విగ్రహాలు, మండపాలు, అన్నధానం వంటి వాటికి ఆర్థికంగా సహకరిస్తూ దాతలతు ప్రచారం చేసుకుంటున్నారు. ఫ్లెక్సీలు, సోషల్ మీడియా ప్రచారం సాగిస్తున్నారు. ముఖ్యంగా కాలనీ వాసులు, యువతను ఆకర్షించేలా మాజీ ప్రజా ప్రతినిధులు, పోటీ చేయాలనుకుంటున్న ఆశావాహులు ఈ సారి వినాయక ఉత్సవాల్లో నిమగ్నమయ్యారు. పట్టణాల్లోనూ సమీప కాలంలోనే ఎన్నికలు జరగనున్నందున అక్కడ కూడా రాజకీయ అడావుడి కనిపిస్తుంది.

వినాయకుడితోపాటు మండపం దగ్ధం

నవతెలంగాణ-ములుగు



సిద్దిపేట జిల్లా ములుగు మండలం దాసర్లపల్లి గ్రామంలోని అంబేద్కర్ సంఘం సభ్యులు వినాయకుడిని ప్రతిష్ఠించారు. గ్రామస్తుల కథనం ప్రకారం... వినాయక మండపానికి గుర్తుతెలియని వ్యక్తులు నిప్పంటించారు. దీంతో వినాయక మండపం, వినాయకుడి విగ్రహం దగ్ధమైంది. గ్రామంలోని దళితులు మాట్లాడుతూ ముందుగా ఏదో షార్టు సర్క్యూట్ కారణంగా జరిగిందని భావించామని, సమీపంలో ఉన్న సీసీ పుటేజిని చూడగా విషయం గ్రహించామని వారు తెలిపారు. అయితే కొన్ని రోజులుగా గ్రామంలో బోనాల ఉత్సవ సమయం నుంచి వేరే సామాజిక వర్గానికి చెందిన కొంతమంది వ్యక్తులు తమను పూర్తిగా వ్యతిరేకిస్తూ, అవమానిస్తున్నారని వాటి నేపథ్యంలోనే ఈ వినాయక మండపానికి నిప్పంటించారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఈ ఘటనపై ములుగు ఎస్ఐ విజయ్ కుమార్‌ని వివరణ కోరగా గ్రామంలోని యువకులు లడ్డును దొంగలించడానికి వచ్చినప్పుడు హడావిడిలో ఒక యువకుడి కాలు దీపానికి తగిలి మండపం తగలబడిందని తెలిపారు. సీఐ మహేందర్ రెడ్డి కూడా సంఘటన స్థలానికి చేరుకొని ఘటనపై పూర్తి విచారణ జరిపిస్తామని తెలిపారు..

ఆర్టీసీ బస్సు, బైక్ ఢీ..



యువకుడు మృతి.. మరో ఇద్దరికి తీవ్ర గాయాలు

నారింజ డ్యాం చూడటానికి వెళ్తుండగా ఘటనా

నవతెలంగాణ-న్యాల్‌కల్

సరదాగా నారింజ ప్రాజెక్ట్ చూడటానికి వెళ్తున్న ఓ యువకుల బైక్‌ను ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందగా.. మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. హద్నూర్ ఎస్ఐ రాము నాయుడు తెలిపిన వివరాల ప్రకారం.. కర్ణాటక అష్టురుకు చెందిన సాయి కుమార్ (20), రోహన్, సిద్దార్థ శర్మ అనే ముగ్గురు యువకులు ఆదివారం రోజున నారింజ ప్రాజెక్ట్‌ను చూడటానికి బైక్‌పై వెళ్తున్నారు. ఈ క్రమంలో జహీరాబాద్-బీదర్ రోడ్డు నారింజ ప్రాజెక్టు ఖలీల్ పూర్ శివారులో వారి బైక్‌ను ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. దాంతో సాయికుమార్ అక్కడికక్కడే మృతి చెందాడు. మిగిలిన ఇద్దరు యువకులు తీవ్రంగా గాయపడ్డారు. మృతుడి తండ్రి ప్రభు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.

జేఎన్టీయూలో గోల్డ్ మెడల్ సాధించినా తప్పని కుల వివక్ష

కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి



గౌతొజిగూడ గ్రామ దళితులు డప్పులు కొట్టం అన్నందుకు సామాజిక బహిష్కరణ చేసిన పెత్తందార్లను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలోని సుందరయ్య భవన్‌లో ఆదివారం కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) జిల్లా కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అతిమేల మాణిక్ మాట్లాడుతూ రాష్ట్ర రాజధానికి ఆనుకొని ఉన్న మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం గౌతొజిగూడ గ్రామానికి చెందిన ఉన్నత చదువులు చదివిన దళిత యువకులు చంద్రం, అర్జున్‌లు డప్పులు కొట్టం అన్నందుకు గ్రామ పెత్తందారులు సామాజిక బహిష్కరణ చేయడం దుర్మార్గమన్నారు. ఉన్నత విద్యను చదువుకొని ఉద్యోగాలు చేస్తున్నారని దళిత యువకుడు జేఎన్టీయూలో గోల్డ్ మెడల్ సాధించినా వారికి కుల వివక్ష తప్పలేదన్నారు. మేము ఉద్యోగాలు చేస్తున్నాం.. కులవృత్తి మానేస్తాం.. డప్పులు కొట్టం.. అన్నందుకు గ్రామ పెత్తందారులు దళిత కుటుంబంపై దౌర్జన్యంగా సామాజిక బహిష్కరణ చేయడం దారుణమన్నారు గ్రామంలో పంచాయతీ పెట్టి మీరు డప్పులు కొట్టాల్సిందే.. లేదా నాయనకు ఇచ్చిన ఇనాం భూమి వదులుకోండి.. ఉద్యోగాలు చేస్తే కులవృత్తి చేయరా..? డప్పులు కొట్టరా..? అని కులం పేరుతో అవమానిస్తూ దౌర్జన్యం చేయడం సిగ్గుచేటన్నారు.. దళిత కుటుంబంతో ఎవరు మాట్లాడొద్దని మాట్లాడితే 25 చెప్పు దెబ్బలు రూ.5 వేల జరిమాన విధించి సామాజిక బహిష్కరణ చేయడం దుర్మార్గమన్నారు. చట్టాలు ఎన్ని ఉన్నా దళితుల పట్ల వివక్ష, అవమానాలు, దాడులు, దౌర్జన్యాలు ఆగడం లేదని, దళితులకు రక్షణ లేదన్నారు. దళిత యువకుల పట్ల వివక్ష, దౌర్జన్యం, సామాజిక బహిష్కరణ చేసిన గ్రామ పెత్తందారులను వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని ప్రభుత్వానికి హెచ్చరించారు. ఈ సమావేశంలో కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి పి అశోక్, జిల్లా ఉపాధ్యక్షులు మద్దూరి శివ కుమార్, జిల్లా సహాయ కార్యదర్శులు మహేష్, ప్రవీణ్, జిల్లా కమిటీ సభ్యులు సుధాకర్, శేఖర్, దత్తు తదితరులు పాల్గొన్నారు

తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవ సభను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-సంగారెడ్డి



నేటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవ సభ ను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జయరాజ్ పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేటి మధ్యాహ్నం రెండు గంటలకు కేవల్ కిషన్ భవన్లో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవ సభను నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ఈ సభకు సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు సారంపల్లి మల్లారెడ్డి హాజరవుతారన్నారు. పార్టీ శ్రేణులు, శ్రేయోభిలాషులు అధిక సంఖ్యలో పాల్గొని సభను జయప్రదం చేయాలని కోరారు. భూమి, భుక్తి, వెట్టి చాకిరి విముక్తి కోసం తెలంగాణ సాయుధ పోరాటం నిర్వహించినట్టు చెప్పారు. సాయుధ పోరాట స్ఫూర్తితో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

లింగాయత్ సమాజం అభివృద్ధికి కృషి చేస్తా

నవతెలంగాణ-సదాశివపేట



లింగాయత్ సమాజం అభివృద్ధి కొరకు తనవంతు కృషి చేస్తానని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింత సాయినాథ్ అన్నారు. సదాశివపేట వీరశైవ లింగాయత్ సమాజం ఎడ్ల బజార్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ.. నూతన కార్యవర్గంలో అధ్యక్షులుగా గంధిగరాజు, కార్యనిర్వాహక అధ్యక్షులుగా అనిమిశెట్టి జయప్రకాష్, ప్రధాన కార్యదర్శిగా సిద్దిర్ కేరి వినోద్ కుమార్, కోశాధికారిగా అమరాధి రాచనలను జిల్లా గౌరవ అధ్యక్షులు శివ చంద్ర కుమార్ పాటిల్, కార్యనిర్వాహక అధ్యక్షులు ఇప్పపల్లి నర్సింలు, అధ్యక్షులు ప్రసాది మధు, శేఖర్, కోశాధికారి చంద్రకాంత్ జిల్లా సమాజ పెద్దలు సిహెచ్ బసవరాజు గారు, పట్లోళ్ల చంద్రశేఖర్, పృథ్వీరాజ్, రాష్ట్ర నాయకులు కోట గుండప్ప, వాసారం శ్రీనివాస్, చింది బద్రీనాథ్, ఘనంగా సన్మానించారు. సమాజం అధ్యక్షులు గందిగా రాజు మాట్లాడుతూ.. పెద్దలు చూపించిన మార్గంలో సమాజాభివృద్ధి కొరకు స్థానిక ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మరియు చైర్‌పర్సన్ శివరాజ్ అపర్ణ పాటిల్ సహకారంతో కృషి చేస్తానన్నారు.

సీతారాం ఏచూరికి నివాళిగా కొవ్వొత్తుల ర్యాలీ


నవతెలంగాణ-సంగారెడ్డి



సీపీఐ(ఎం) అఖిలభారత ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతికి నివాళ్లర్పిస్తూ సంగారెడ్డిలోని ఐబీ నుంచి న్యూ బస్టాండ్ వరకు సామాజిక ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఆదివారం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమెల మాణిక్, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.సాయిలు, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు దుర్గాప్రసాద్, మహిళా సంఘం జిల్లా నాయకురాలు లక్ష్మి, వ్యాకాస జిల్లా కార్యదర్శి నర్సింలు, సామాజిక ఉద్యమ నాయకులు కే.నాగరాజ్ మాట్లాడుతూ.. సీతారాం ఏచూరి విద్యాభ్యాసం నుంచి తన జీవితాంతం.. నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి పనిచేశారన్నారు. దోపిడి రహిత సమాజం కావాలని పోరాడిన మహా యోధుడని కొనియాడారు. రాజకీయ నాయకుడిగా రచయితగా ప్రత్యర్థుల మన్ననలను కూడా పొందారన్నారు. పార్లమెంటు లోపల, బయట ఎప్పుడు సామాన్య ప్రజల గొంతుకగా ఉన్నారని దేశంలో మతోన్మాదానికి వ్యతిరేకంగా ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై సామాజిక సమస్యలపై భారతరాజ్యాంగాన్ని కాపాడుకోవాలని పోరాడారన్నారు. ఆయన ఇచ్చిన స్ఫూర్తితో ప్రజా సామాజిక సమస్యలపై పోరాడుదామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి పి అశోక్ రైతుసంఘం జిల్లా అధ్యక్షులు రాజయ్య డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బాలరాజు ప్రజా సామాజిక సంఘాల నాయకులు నాగరాజ్, ప్రవీణ్, శివకుమార్, యాదగిరి, పోతు రాజు, పవన్, మహేష్, విట్టల్, రాజు, చంద్రయ్య, మల్లా రెడ్డి, కృష్ణ మూర్తి, ప్రమోద్‌కుమార్, కృష్ణ, నితిన్ పాల్గొన్నారు.

ఎస్‌బీఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితా ఆర్మీ రిక్రూట్‌మెంట్ శిక్షణా

నవతెలంగాణ-పట్‌పల్లి



ఆర్మీ రిక్రూట్మెంట్ కోసం ఎస్‌బీఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఉచిత ట్రెనింగ్ తీసుకుంటున్న విద్యార్థులు రాయిపల్లి నుంచి నాగులపల్లి వరకు రోడ్డు మార్గాన ఆదివారం లెఫ్టురైట్ ప్రాక్టీస్ చేశారు. మనూరు మండలంలోని రాయిపల్లిలో ప్రారంభమైన ఈ ప్రాక్టీస్.. మండల కేంద్రం మీదుగా నాగులపల్లి వరకు సాగింది. ఎస్‌బీఐ ఫౌండేషన్, ఆర్మీ రిక్రూట్మెంట్ మేనేజర్ ఆధ్వర్యంలో ఆర్మీ ట్రెనింగ్, పారా మిలటరీ రిటైర్డ్ కానిస్టేబుల్ జగత్ సింగ్ హెడ్ కోచింగ్ శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఇప్పటికే రెండు బ్యాచ్లకు శిక్షణ కార్యక్రమాన్ని పూర్తి చేస్తామన్నారు. ఈనెల 30తో ప్రస్తుత బ్యాచి శిక్షణ కార్యక్రమం పూర్తవుతుందన్నారు, వచ్చే నెలలో నూతన బ్యాచ్‌కి నోటిఫికేషన్ విడుదల చేస్తామన్నారు. ఎవరైనా ఆర్మీ ట్రెనింగ్ ఉచిత శిక్షణ పొందడానికి ఆసక్తి ఉంటే.. రాయిపల్లిలోని ట్రెనింగ్ సెంటర్ లోని సిబ్బందిని సంప్రదించాలన్నారు. ఇక్కడ శిక్షణ పొందిన విద్యార్థులు ప్రభుత్వ నోటిఫికేషన్లో తప్పకుంగా ఉద్యోగాలను సాధిస్తున్నారన్నారు.ఈ శిక్షణకు అర్హులైన వారందరికీ ఉచిత భోజనంతోపాటు.. కావాల్సిన మెటీరియల్‌ను కూడా ఉచితంగానే అందజేస్తామన్నారు.

నిమజ్జనానికి అందరూ సహకరించాలి



నవతెలంగాణ-జహీరాబాద్

భక్తిశ్రద్ధలతో వినాయక నిమజ్జనానికి అందరూ సహక రించాలని సార్వజనిక్ ఉత్సవ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు కర్నాస్ మనోహర్, శేఖర్‌లు అన్నారు. ఆదివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ.. జహీరాబాద్ పట్టణంలో రేపు(మంగళవారం) నిర్వహి ంచే నిమజ్జన కార్యక్రమానికి వివిధ శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని.. ఏ విధ మైన ఇబ్బందులు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలను తీసు కుంటున్నట్టు చెప్పారు. పట్టణంలోని ఉత్సవ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు, కమిటీ సభ్యులందరూ సమన్వయంతో ఉద యం నుండే శోభాయాత్ర నిర్వహించుకుంటూ సుభాష్ గంజ్ వరకు తమ ప్రతిమలను తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. అక్కడినుండి ఉత్సవ కమిటీ వారు కొత్తూరులోని నారింజ డ్యామ్ వరకు తర లించి అక్కడ నిమజ్జనం చేస్తారన్నారు. జహీరాబాద్ నియోజకవర్గానికి ఉన్న చరిత్రను కాపాడుతూ.. శాంతి యుతంగా నిమజ్జనం జరపాలన్నారు.అధ్యక్ష కార్యద ర్శుల తో పాటు సభ్యులందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

వినాయక నిమజ్జన ఏర్పాట్లు పరిశీలించిన మంత్రి పొన్నం ప్రభాకర్

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్



హుస్నాబాద్ పట్టణంలోని వినాయకులను నిమజ్జనం చేసేందుకు ఆదివారం హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువు వద్ద మంత్రి పొన్నం ప్రభాకర్ మున్సిపల్ చైర్మన్, అధికారులతో కలిసి నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించారు. నిమజ్జనం కోసం ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. చెరువు వద్ద లైటింగ్ సిస్టమ్, భారీకేడ్లు, నిమజ్జనం రోజు ఈతగాళ్ల ఏర్పాట్లపై అధికారులకు సూచించారు. నిమజ్జనం ప్రశాంతంగా జరిగేందుకు మండప నిర్వాహకులు కూడా సహకరించాలని తెలిపారు. హుస్నాబాద్ ప్రజలపైన ఆ దేవుడి ఆశీస్సులు ఉండాలని ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆయు ఆరోగ్యాలతో ఉండాలని ఆదేవుడిని కోరుకుంటున్నట్లు మంత్రి పేర్కొన్నారు. అనంతరం హుస్నాబాద్ ఎల్లమ్మ తల్లి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక ఉత్సవాల్లో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ సతీష్, సీఐ శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, పీసీసీ సభ్యులు కేడం లింగమూర్తి, వెన్న రాజు, కమిషనర్ మల్లికార్జున్ , కౌన్సిలర్లు అధికారులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

సంగారెడ్డి

సోమవారం | 16 సెప్టెంబర్ 2024 | www.navatelangana.com

మైహోమ్ అంకుర వినాయకుని లడ్డు రూ.6.55 లక్షలు



నవతెలంగాణ-రామచంద్రాపురం

తెల్లాపూర్ మున్సిపాల్టీ పరిధిలోని మైహోమ్ అంకురలో వినాయకుని నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం నిర్వహించిన లడ్డూ వేలంలో నల్లపరెడ్డి గణేష్ రెడ్డి రూ.6.55 లక్షలకు వినాయకుని లడ్డూను దక్కించుకున్నారు. పర్యావరణ పరిరక్షణకు మైహోమ్ అంకురలో మట్టి వినాయకుని ఏర్పాటు చేశారు. వేలంలో వచ్చిన డబ్బును దేవాలయాల అభివృద్ధి మరియు ఇతర సంక్షేమ కార్యక్రమాలకు నిర్వహిస్తామని ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్ మల్లేపల్లి బుచ్చిరెడ్డి, కాలనీ అధ్యక్షులు శ్రీధర్, వైస్ ప్రెసిడెంట్ దినేష్ మరియు శ్రీకాంత్ వర్మ, కార్తీక్, ఉష, ఆదిత్య లక్ష్మి, లక్ష్మి రెడ్డి, రాజేంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గణనాథుని ఆశీస్సులతో నియోజకవర్గం అభివృద్ధి



నవతెలంగాణ-రామచంద్రాపురం

గణనాథుని ఆశీస్సులతో పటాన్చెరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తానని ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి తెలిపారు. రామచంద్రాపురం డివిజన్లోని పలు కాలనీల్లో ఏర్పాటుచేసిన వినాయకుని సన్నిధానంలో కార్పొరేటర్ పుష్ప నగేష్‌తో కలిసి ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ఐక్యమత్యంతో వినాయకుని మండపాల వద్ద నవరాత్రులు వివిధ రకాల ప్రత్యేక పూజలు, సాంస్కృతిక కార్యక్రమాలను, అన్నదానాలను నిర్వహించడం సంతోషించదగ్గ విషయమన్నారు. అందరిపై ఆ విఘ్నేశ్వరుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు, మహిళలు, స్థానికులు పాల్గొన్నారు.



టీపీసీసీ చీఫ్ ప్రమాణ స్వీకారంలో బొల్లారం నాయకులు

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

టీపీసీసీ అధ్యక్షుడిగా మహేష్ కుమార్‌గౌడ్ ఆదివారం చేసిన ప్రమాణస్వీకార కార్యక్రమానికి బొల్లారం మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు పి.జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు తరలి వెళ్లారు. మహేష్‌కుమార్‌గౌడ్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మరింత కృషి చేస్తామని నాయకులు దీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, ఐఎన్‌టీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు పి.లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు వి.ప్రవీణ్‌రెడ్డి, మున్సిపల్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



వినాయక మండపంలో వరప్రసాద్ రెడ్డి ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

నగరంలోని బోరబండలో మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహాగణపతి మండపంలో రాష్ట్రకార్మిక నాయకులు వి. వరప్రసాద్ రెడ్డి ఆదివారం ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన్ను రాములు నాయక్ ఘనంగా సన్మానించి తీర్థప్ర సాదా లు అందజేశారు. గణేశుడి కృపతో రాష్ట్ర ప్రజలు సంతోషంగా ఉండాలని, రాష్ట్రం లో సంక్షేమ ప్రజాపాలన కొనసాగుతుందని వరప్రసాద్‌రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బొల్లారం మున్సిపల్‌నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

గణేష్ నిమజ్జన శోభాయాత్రలో నాయకులు



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

బొల్లారం మున్సిపాల్టీ పరిధిలోని ఆరో వార్డు బాలాజీ నగర్ లో కౌన్సిలర్ గుండ్ల సుజాత మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ నిమజ్జన శోభాయాత్రలో కాంగ్రెస్ నాయకులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మెన్ అనిల్ కుమార్ రెడ్డి, యువజన నాయకులు ప్రవీణ్‌రెడ్డిలు గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గణపతి లడ్డును భక్తుడికి అందజేశారు. స్థానిక నాయకులను కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. అనంతరం గణపతిని స్థానిక చెరువులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, యువకులు, భక్తులు, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వినాయక మండపాల వద్ద అన్నదానం

నవతెలంగాణ-మనూర్

మండలంలోని దోసపల్లి, తుమ్నూర్ తదితర గ్రామాల్లో వినాయక మండపాల వద్ద ఆదివారం అన్నదానం చేశారు. అనంతరం వినాయక విగ్రహాలను భారీ ఊరేగింపుతో తీసుకెళ్లి.. మంజీరా నదిలో నిమజ్జనం చేశారు.



కల్వర్టు తెగిపోయినా.. పట్టించుకోరా!

నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని రాఘవపూర్-కుసునూరు గ్రామాల మధ్య గల కల్వర్టు తెగిపోయి వాహనదారులు నానా అవస్థలు పడుతున్నారు. కొందరు తప్పని పరిస్థితుల్లో ప్రయాణాలు చేయాల్సి వచ్చినప్పుడు ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని రాకపోకలు సాగిస్తున్నారు. అంతేకాకుండా స్థానికంగా రోడ్లు కూడా పూర్తిగా దెబ్బతిన్నాయని.. గుంతల రోడ్లపై ప్రయాణాలంటే భయపడాల్సిన దుస్థితి నెలకొన్నదని స్థానికులు వాపోతున్నారు. ఇంతజరుగుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ఇప్పటికైరా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి.. కల్వర్టుకు మరమ్మతులు చేయించాలని కోరుతున్నారు.



గణేష్ మండపాలను సందర్శించిన ఆత్మకూరు నాగేష్

నవతెలంగాణ-సదాశివపేట

సదాశివపెట పట్టణంలో పలు గణేష్ మండపాలను సందర్శించి యువకులతో గణేష్ నవరాత్రి సంబరాల్లో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆత్మకూరు నాగేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాగేష్ మాట్లాడుతూ.. సదాశివపేట పట్టణంలో గణేష్ ఉత్సవాలు ఎన్నో దశాబ్దాలుగా ఘనంగా జరుపుతున్నారు. అదే ఆనవాయితీగా ఈ సంవత్సరంలో కూడా ఘనంగా జర్పుకుంటున్న సదాశివపేట ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.రాష్ట్రంలో హైదరాబాద్ తర్వాత అత్యంత ప్రతిష్టాత్మకంగా సదాశివపేట పట్టణంలో నిర్వహించడం ఎంతో గర్వకారణమన్నారు.



ఘనంగా గణేశుడి నిమజ్జనం

నవతెలంగాణ-జిన్నారం

మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో గణేష్ నిమజ్జన కార్యక్రమాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. జిన్నారం విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటైన గణేశుడు.. స్థానికంగా ఆయా వాడల్లో ఏర్పాటు చేసిన పలు గణపతులకు విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించి నిమజ్జనం చేశారు. అంతకుముందు అన్నదాన కార్యక్రమాలు భారీ స్థాయిలో నిర్వహించారు.

పర్యావరణ పరిరక్షక ఉద్యమ యోధుడు కిషన్‌రావు

- మెదక్ ఎంపీ రఘునందన్ రావు, ప్రముఖ పర్యావరణవేత్త పురుషోత్తం రెడ్డి



నవతెలంగాణ-పటాన్‌చెరు

పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నివారణ ఉద్యమ యోధుడు డాక్టర్ అల్లాని కిషన్‌రావు అని మెదక్ ఎంపీ రఘునందన్ రావు, ప్రముఖ పర్యావర ణవేత్త పురుషోత్తం రెడ్డిలు అన్నారు. పటాన్‌చెరు పట్టణంలోని జీహెచ్ఎంసి మల్టీపర్పస్ ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం అల్లాణి కిషన్ రావు స్మారక కమిటీ, కాలుష్య నివారణ సంఘర్షణ సమితిలు ఏర్పాటుచేసిన పర్యావరణవేత్త, కాలుష్య నివారణ ఉద్యమ యోధుడు కీర్తిశేషులు డా ఎ. కిషన్‌రావు సంస్మరణ సభ కార్యక్రమంలో మెదక్ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, ప్రముఖ పర్యావరణవేత్త, ప్రొఫెసర్ పురుషోత్తంరెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ కిషన్ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ.. డాక్టర్ కిషన్‌రావుతో తనకు పాత్రికే యుడుగా ఉన్నప్పటి నుంచి అనుబంధం ఉందన్నారు. ఆయనతో కలిసి పలు ఉద్యమాలకు మద్దతు నిల్చానన్నారు పర్యావరణవేత్తగా డాక్టర్‌గా, విద్యావేత్తగా, గోశాల నిర్వాహకులుగా, రాజకీయ నాయకుడిగా, బహుముఖ ప్రజ్ఞను చాటిన ఘనత డాక్టర్ కిషన్‌రావుదని, పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఘనవిర్థాల కోసం ఏర్పడి ఘన వ్యర్థల శుద్ధి కోసం ఏర్పాటుచేసిన రాంకి పరిశ్రమ వ్యర్థల శుద్ధి చేసిన సంగతేమో కానీ తగలబెట్టిన ఉదంతాలే ఎక్కువ ఉన్నాయి అని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంలో రాంకి సంస్థ పనితీరును పరిశీలించాల్సిన అవసరం ఉందన్నారు. ఒకప్పుడు పరిశ్రమల ద్వారా మాత్రమే కాలుష్యం ఉండేదని అనుకునే వారమని ఇప్పుడు కాలుష్యం విస్తృతి పెరిగి ఇంటి దాకా వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇళ్లలో ప్లాస్టిక్ వాడకము తగ్గించుకోవాలని, పటాన్ చెరు జీహెచ్ఎంసి డివిజన్ పరిధిలోను ప్లాస్టిక్, క్యారీ బ్యాగుల వాడకం అరికట్టాలని కార్పొరేటర్‌ను కోరారు.ప్రముఖ పర్యావరణవేత్త ప్రొఫెసర్ పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ.. డాక్టర్ కిషన్ రావు సేవలు వెలకట్టలేని వన్నారు.ఆయన కాలుష్యంపై చేసిన పోరాటాన్ని అంతర్జాతీయ మీడియా సంస్థలు సైతం గుర్తించాయన్నారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సైతం పదవి విరమణ చేసిన అనంతరం నేరుగా డాక్టర్ కిషన్ రావు వద్దకు వచ్చి ఈ ప్రాంతంలో ఉన్న కాలుష్యము పరిశీలించడం జరిగిందన్నారు. కిషన్‌రావు ఆనాడు నిర్మించిన కాలుష్య పై పోరాటం దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. ఆయన స్ఫూర్తితో కాలుష్య పోరాటం కొనసాగించాల్సిన అవసరము మనపైన ఉన్నదన్నారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ మాట్లాడుతూ.. డా.ఎ. కిషన్ రావు పర్యావరణ సంరక్షణ కొరకు, కాలుష్య నివారణ కొరకు అహర్నిశలు శ్రమించిన పర్యావరణ ఉద్యమ యోధుడని కొనియాడారు. అటువంటి గొప్ప వ్యక్తిని స్మరించుకోవడం అందరి బాధ్యత అని అలాగే ఆయన బాటలో పయనిస్తూ, పర్యావరణాన్ని, భావితరాలను సంరక్షించుకో వాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి, తెలంగాణ ప్రాంత సహ సద్భావ ప్రముఖ్ రామకృష్ణ, గోశాల ట్రస్ట్ చైర్మన్, ఐలా ప్రెసిడెంట్ దుర్గాప్రసాద్, పర్యావరణ వేత్త ప్రొఫెసర్ నరసింహారెడ్డి, మాజీ ఆర్టిఐ కమిషన్ సభ్యులు, జర్నలిస్టు దిలీప్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకులు నరేందర్ రెడ్డి, మాజీ వైస్ జెడ్పి చైర్మన్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

లాల్ సలాం...



పల్లవి : లాల్ సలాం- లాల్
సలాం- లాల్ సలాం
అమర వీరుదా నీకు లాల్ సలాం '2'

1. దేశ ప్రజల శ్రేయస్సే ధ్యేయంగా
కార్మికుల అండ దండ నీ పనిగా "2"
అలు పెరుగని పోరాట ఆశయ సాధనగా
అనుదినం నీ పని మాకు తోడుగా "లాల్"

2. ఎర్రజెండా ముద్దుబిడ్డ
ఎనలేని త్యాగం
ఎందరికో దిక్సూచి - చూపెను నీ జ్ఞానం "2"
బహుభాషా యోధుడు - ఏచూరి చూడు
ప్రజల గుండెలోన నిద్రించెను చూడు "లాల్"

3. విద్యార్థి దశలోనే గర్జించిన సింహం
రైతన్న హృదయంలో ఉదయించిన కిరణం "2"
దేశ రాజకీయాలలో మరువలేని కెరటం
"2"

నీ భౌతికకాయం.. ఈ
ప్రజలకు అంకితం.....



రచన : శాంతకుమార్
సదాశివపేట్, సంగారెడ్డి
- 9640369043



శాంతియుతంగా నిమజ్జనం జరపాలి

నవతెలంగాణ-సదాశివపేట

గణేష్ నిమజ్జనోత్సవాలు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని సదాశివపేట సీఐ మహేష్ గౌడ్ సూచించారు. సదాశివపేట పట్టణంలోని ఎంజి ఫంక్షన్ హాల్లో మండపాల నిర్వాహకులు, ఉత్సవ కమిటీ సభ్యులతో ఆదివారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. నిమజ్జన సమయంలో డీజేలు పెట్టొద్దన్నారు. సంప్రదాయ పద్ధతులతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, పోలీస్ శాఖ సూచించిన నిబంధనాలను పాటిస్తూ నిమజ్జనాలు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, మండపాల నిర్వాహకులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ముండ్ల పొదలతో ముప్పు తిప్పలు !

- రోడ్డుకు ఇరువైపులా ఏపుగా పెరిగిన చెట్లు
- ప్రయాణికులకు తప్పని తిప్పలు
- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు





నవతెలంగాణ-ఝరాసంగం

మండలంలోని వనంపల్లి నుంచి సిద్దాపూర్ వైపు, బోప్పన్ పల్లి నుం డి జీర్లపల్లి వరకు, క్రిష్ణ పుర్ నుండి బిదేకన్నే వరకు, మేదపల్లి నుండి దిగ్వాల్ వరకు, కుప్పనగర్ నుండి ఇటు రేజింతల్ శివారు వరకు గల బీటీ రోడ్డుకు ఇరువైపులా పొదలు, చెట్లు ఏపుగా పెరగడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ బీటీ రోడ్లన్ని కేవలం 12 ఫీట్ల వెడల్పు మాత్రమే ఉండగా ఇరువైపులా సైడ్ బర్మ్ వరకు రకరకాల పొదలు, చెట్లు ఏపుగా పెరిగిపోయాయి. బీటీ రోడ్డు వరకు సర్కారీ తుమ్మ తదితర పనికిరాని చెట్లు ఏపుగా పెరిగి వాలిపోవడంతో వాహనదారులకు తగిలి గీసుకుపోతున్నాయి.దీనికి తోడు ఈ రోడ్లకు అడుగడుగునా మూలమలుపు ఉండటంతో ఎదురెదురుగా వస్తున్న వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ రోడ్లపై రాత్రి సమయంలో ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ప్రయాణం చేయాల్సి వస్తున్నదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో పలువార్లు మూల మలుపుల వద్ద వాహనదారులు ప్రమాదానికి గురై గాయాలపాలైన సంఘటనలు ఉన్నాయి. మొన్నటికి మొన్న కుప్పనగర్ గ్రామ శివారులో రోడ్డు ప్రమాదం జరిగి ఓ మహిళ ప్రాణాలు కోల్పోయింది. ప్రస్తుతం పెరిగిన పొదలు, చెట్లతో మరిన్ని ఇబ్బందులు ఎదురవుతున్నాయి. కాగా ప్రస్తుతం సిద్దాపూర్ నుండి వనంపల్లి, ఝరాసంగం టూ దిగ్వల్ వయాఈదులపల్లి బీటీ రోడ్డు ధ్వంసమై కంకర తేలి గుంతలు పడ్డడంతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతు న్నారు. ఇన్ని సమస్యలతో ప్రజలు నిత్యం ఇబ్బందులు పడుతున్న అధికారులు పట్టించుకోవడంలేదని ఆరోపణలు వస్తున్నాయి. ఝరాసంగం టు సిద్దాపూర్ రోడ్డుపై వనం పల్లితో పాటు ఝరాసంగం, న్యాల్ కల్ మండలాల్లోని పలు గ్రామాల ప్రజలు ప్రయాణిస్తుంటారు. ఇప్పటి కైనా సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తగిన చర్యలు తీసుకొని ఈ రోడ్లకు ఇరువైపులా పెరిగిన పొదలు, చెట్లను తొలగించి రోడ్డుకు మరమ్మతులు చేయాలని ఆయ గ్రామ ప్రజలు, ప్రయాణికులు కోరుతున్నారు.

గణేష్ నిమజ్జనానికి పటిష్ట బందోబస్తు

- డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి



నవతెలంగాణ-జహీరాబాద్

గణేష్ నిమజ్జనానికి పటిష్ట బంధువస్తున్న ఏర్పాటు చేసినట్టు డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి తెలిపారు. ఆదివారం జహీరాబాద్ పట్టణానికి చేరుకున్న ప్రత్యేక బలగాలకు పలు సూచనలు చేశారు. జహీరాబాద్ పట్టణంలో నిమజ్జన నిమిత్తం ఒక డీఎస్పీ, ఇద్దరు సిఐలు, 6 మంది ఎస్సైలు, 70 మంది రిజర్వ్ పోలీస్ సిబ్బంది, 50 సివిల్ పురుష పోలీసులు, 20 మంది మహిళ పోలీసులను ఏర్పాటు చేసినట్టు చెప్పారు. నిబంధనలను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు. పండగలను శాంతియుతంగా నిర్వహించుకోవాలని ఇప్పటికే గణేష్ ఉత్సవ కమిటీలకు తెలియపరిచామన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామన్నారు. పోలీసులు ప్రజలకు సౌకర్యం కల్పించే సేవకులుగా ఉంటారని.. చట్టాన్ని ఎవరైనా చేతిలోకి తీసుకుంటే వారిపట్ల కఠినంగా వ్యవహరిస్తారన్నారు. పట్టణంలోని పలు సమసాత్మక ప్రాంతాలను గుర్తించామని.. ఆ ప్రాంతాల్లో గట్టి బందోబస్తును ఏర్పాటు చేస్తున్నామన్నారు. జహీరాబాద్‌కు వచ్చిన అదనపు సిబ్బందికి పలు సూచనలను చేశారు. ఈ కార్యక్రమంలో సీఐ శివలింగం, ఎస్ఐ కాశీనాథ్, సిబ్బంది పాల్గొన్నారు.

పండుగలు శాంతియుతంగా జరగడానికి ప్రభుత్వం కృషి



నవతెలంగాణ-జహీరాబాద్

పండుగలు శాంతియుతంగా నిర్వహించుకునేందుకు తమ ప్రభుత్వం అన్ని విధాల కృసి చేస్తున్నదని సెట్విన్ సర్వీస్ చైర్మెన్ గిరిధర్ రెడ్డి అన్నారు. పట్టణంలోని పలు వినాయక మండపాల్లో ఆదివారం నిర్వహించిన ప్రత్యేక పూజ అన్నదాన కార్యక్రమంలో టీఎస్ ఐడీసీ మాజీ చైర్మెన్ మహమ్మద్ తన్వీర్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జహీరాబాద్ నియోజకవర్గంలో అన్ని పండగలు కూడా కుల మతాలకు అతీతంగా కలిసిమెలిసి చేసుకోవడం ఆనవాయితీ అన్నారు. పట్టణంలోని గడి, నాగుల్ కట్ట, రాంనగం, హౌసింగ్‌బోర్డుకాలనీలో ముత్యాలు ఉత్సవ కమిటీ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులను ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మెన్ మంకల్ సుభాష్, శ్రీకాంత్ రెడ్డి మాజీ కౌన్సిలర్‌లు జాంగిర్, రాములు నేత, మూతిరాం, యూనుస్, రంగ అరుణ్‌కుమార్, వెంకట్, బాల్రెడ్డి, సందీప్‌లు యువనాయకులు శ్రీకాంత్‌రెడ్డి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మహేష్ గౌడ్ నాయకత్వంలో కాంగ్రెస్ మరింత బలోపేతం



నవతెలంగాణ-పటాన్‌చెరు

టీపీసీసీ నూతన అధ్యక్షుడు మహేష్ గౌడ్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని మెదక్ పార్లమెంటు కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ ఆశాభావం వ్యక్తం చేశారు. నూతన టీపీసీసీ రథసారథిగా బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్ పదవీ బాధ్యతల స్వీకారోత్సవానికి నీలంమధు ముదిరాజ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు శ్రేణులు ఆదివారం భారీగా తరలి వెళ్లారు. అసెంబ్లీ గన్ పార్క్ నుండి గాంధీభవన్ వరకు జరిగిన ర్యాలీలో గన్‌పార్క్ వద్ద ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపి ర్యాలీలో నీలం మధు ముదిరాజ్ పాల్గొన్నారు. అనంతరం నీలం మాట్లాడుతూ.. బీసీ బిడ్డకు పెద్ద పీట వేస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా నాయకత్వ బాధ్యతలు అప్పగించిన కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వానికి రుణపడి ఉంటామన్నారు. అన్ని వర్గాలకు సమ ప్రాధాన్యతనిస్తూ ఓట్లతోపాటు రాజకీయ అధికారం సైతం అప్పగిస్తూ అన్ని వర్గాలను ప్రోత్సహిస్తున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ అన్నారు. ఒకవైపు బీసీలకు రాజకీయ అవకాశాలు మరింతగా పెంపొందించేందుకు బీసీ కులగణనను త్వరలో ప్రారంభిం చబోతున్నట్లు తెలిపారు. బీసీ బిడ్డకు పిసిసి రథసారథిగా అవకాశం కల్పించేలా ప్రోత్సహించిన ముఖ్యమంత్రి రేవం త్‌రెడ్డితో పాటు కాంగ్రెస్ మంత్రులకు ముఖ్య నాయకులకు బీసీ కులాల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో స్పోర్ట్స్ కార్పొరేషన్ చైర్మన్ శివసేనారెడ్డి, హైదరాబాద్ సెంట్రల్ డీసీసీ అధ్యక్షులు రోహిన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వసతి గృహాల్లో మెరుగైన సౌకర్యాలు కల్పించాలి

- హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు మెట్టు శ్రీధర్



నవతెలంగాణ-పటాన్‌చెరు

విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు మెట్టు శ్రీధర్ ప్రభుత్వాన్ని కోరారు. పటాన్‌చెరు పట్టణంలోని స్థానిక బాలుర వసతి గృహాన్ని ఆదివారం ఆయన సందర్శించారు. అనంతరం విద్యార్థుల బాగోగులను వారికి అందుతున్న వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. బాగా చదువుకుని ఉన్నతస్థాయికి ఎదగాలని, పేదవాడిగా పుట్టడం మన తప్పుకాదని పేదవాడిగా మరణించకుండా కష్టపడాలన్నారు. రానున్న రోజుల్లో జిల్లాలోని అన్ని వసతి గృహాలను సందర్శిస్తానన్నారు. విద్యార్థులందరికి అరటి పండ్లు, బిస్కట్ ప్యాకెట్లను అందజేశారు.

జహీరాబాద్‌లో సీతారాం ఏచూరి సంతాప సభ



నవతెలంగాణ-జహీరాబాద్

సీపీఐ(ఎం) జహీరాబాద్ ఏరియా కమిటీ అధ్వర్యంలో కామ్రేడ్ సీతారాం ఏచూరి సంతాప సభను ఆదివారం జహీరాబాద్‌లో నిర్వహించారు. ఏచూరి చిత్రపటానికి పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి.రాంచందర్ పూలమాలలతో ఘనంగా నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా బి. రాంచందర్ మాట్లాడుతూ.. కామ్రేడ్ సీతారాం ఏచూరి జీవితం ఎంతో ఆదర్శనీయమన్నారు. సీపీఐ(ఎం) అఖిల భారత ప్రధానకార్యదర్శిగా, రాజ్యసభ సభ్యుడిగా ఈ దేశానికి ఎనలేని సేవలు చేశారని కొనియాడారు. విశిష్ట విప్లవానికి దిక్సూచిగా, వర్గ పోరాటానికి, సైద్ధాంతిక భావజాల వ్యాప్తికి ఎనలేని కృషి చేశారన్నారు. కార్మికులు, కర్షకులు, పీడిత ప్రజల సమ స్యలపై అలుపెరగని పోరాటం చేశారని కొనియాడారు. గొప్ప దేశభక్తి కలిగిన నాయకుడిని దేశం కోల్పోయిందన్నారు. అంతేకాకుండా ఆయన తల్లి, చివరికి ఆయన మృతదేహాన్ని కూడా వైద్య విద్యార్థుల పరిశీలనకు ఉపయోపడేందుకు ఇచ్చిన ఆదర్శప్రాయుడన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జహీరాబాద్ ఏరియా కమిటీ సభ్యురాలు నర్సయ్య, సలీమొద్దీన్, నర్సిములు, నరేష్, తుల్జారాం, రాజు, ముజాయత్, ఫహీమ్, బాబు, రాజేష్, హరీష్, బాల్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

మహేష్ కుమార్‌గౌడ్‌కి శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి



నవతెలంగాణ-జహీరాబాద్

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షులుగా ఆదివారం గాంధీభవన్ వేదికగా (ప్రమాణ స్వీకారోత్సవ) బాధ్యతలు స్వీకరించిన మహేష్ కుమార్ గౌడ్‌ని మాజీమంత్రి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ ఏ.చంద్రశేఖర్ కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎస్సీ వర్గీకరణలో మాదిగలకు సమన్యాయం చేయాలని మాదిగ ఐక్యవేదిక నాయకుల బృందం మహేష్‌కుమార్‌గౌడ్‌ను కోరారు. దశబ్దాల నుంచి మాదిగలంతా కాంగ్రెస్ పార్టీతోనే ఉన్నారని.. వర్గీకరణలో మాదిగలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ అమలు చేసి మాదిగల అభ్యున్నతికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాదిగ ఐక్యవేదిక నాయకులు దేవని సతీష్ మాదిగ, మేరిమాదిగ తదితర ఐక్యవేదిక నాయకులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో గణనాథుడికి పూజలు



నవతెలంగాణ-సదాశివపేట

సదాశివపేట పట్టణంలోని శ్రీకృష్ణనగర్ కాలనీలో గల సూర్యచంద్ర యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపం వద్ద భక్తిశ్రద్ధలతో గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం గణపతి హోమం, సాయంత్రం ప్రత్యేక పూజలు, అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ చింతా గోపాల్, బీఆర్ఎస్ నాయకులు చింత సాయినాథ్, నాగుల విజయ్ కుమార్, దూరోజి నాగరాజ్, మంబిగారి ఆంజనేయులు, మండపనిర్వహకులు మన్నే నరేందర్, విష్ణుభవాని శంకర్, శివ ప్రదీప్, గణేష్, కార్తీక్, సాయి, రఘు తదితరులు పాల్గొన్నారు.

నవసమాజ నిర్దేశకులకు రూ.లక్షల బీమా పట్ల హర్షం



నవతెలంగాణ-పటాన్‌చెరు

నవసమాజ నిర్దేశకులైన(ప్రైవేటు పాఠశాలలు) ఉపాధ్యాయులకు పటాన్‌చెరు ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి ఐదు లక్షల ఉచిత ప్రమాద బీమా అందజేయబోతున్నట్లు చెప్పడం ఆయన ఉదార స్వభావానికి నిదర్శనమని ప్రైవేటు పాఠశాలల అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పి.వెంకటేష్, గౌరవ అధ్యక్షులు డి.జగన్మోహన్‌రావులు అన్నారు. పటాన్ చెరు పట్టణ శివారులో గల జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన పటాన్‌చెరు నియోజకవర్గ ప్రైవేటు పాఠశాలల గురుపూజోత్సవంలో పటాన్‌చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ప్రభుత్వ పాఠశాలల గురుపూజోత్సవంతో మాదిరిగానే ప్రైవేటు పాఠశాలల ఆధ్వర్యంలో గురుపూజోత్సవంలో పాల్గొనడం అభినందనీయమన్నారు. భావిభారత పౌరులుగా తీర్చిదిద్దే ఉపాధ్యాయలు, ఉపాధ్యాయినీలకు తన సొంత నిధులతో ప్రమాద బీమా అందజేస్తున్నట్లు ప్రకటించడం ఆయన మంచితనానికి నిదర్శనమన్నారు. ప్రైవేటు పాఠశాలలో ప్రభుత్వ నిబంధనలను ఎక్కడ ఉల్లం ఘించకుండా రేపటి భావి భారత పౌరులుగా విద్యార్థులను తీర్చిదిద్దడంలో తమవంతు పాత్ర పోషిస్తున్నట్లు చెప్పారు. పేద విద్యార్థులను అక్కున చేర్చుకోవడంతోపాటు స్వచ్ఛందంగా పేద విద్యార్థులకు ఉచిత బోధన అందిస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల సేవలను ఎమ్మెల్యే కొనియాడారు. కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర సలహా దారులు యాదగిరి శేఖర్ రావు, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
మెదక్
సోమవారం | 16 సెప్టెంబర్ 2024 | www.navatelangana.com

గిరిజన గురుకులంలో పుస్తక ప్రదర్శన



నవతెలంగాణ -కౌడిపల్లి

మండల కేంద్రమైన కౌడిపల్లిలోని గిరిజన గురుకుల కళాశాల టిజీటిడబ్ల్యుయుఆర్జెసిలో గ్రంథ పాలకుడు డి.కొండల్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్. ఫణి కుమార్ మాట్లాడుతూ "విద్యార్థుల్లో పఠనాసక్తిని పెంపొందించడం కోసం కళాశాలలో గ్రంథాలయం ఆధ్వర్యంలో పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశామన్నారు. గ్రంథాలయంలో విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కలిగే విధంగా డిక్షనరీలు, కథలు, జీవిత చరిత్రలు, విజ్ఞాన, సామాజిక, చరిత్ర, మనోవికాసం, ఆటలు, వ్యాకరణ సంబంధిత, పోటీ పరీక్షల ప్రత్యేక పుస్తకాలు అందుబాటులో ఉన్నాయన్నారు. పుస్తక ప్రదర్శన మంచి ఆలోచన అని అందుకు కృషి చేసిన లైబ్రేరియన్, ఇతర అధ్యాపక బృందాన్ని ప్రిన్సిపల్ ఫణికుమార్ అభినందించారు. విద్యార్థులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఎం.విజయ, పి.భరత్, యు.రజిత, డి.రవీందర్, ఎం.లక్ష్మి విద్యార్థులు పాల్గొన్నారు.

దోమల నివారణకు మందు పిచికారి



నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ పురపాలక సంఘ పరిధిలో పుట్టకొట్ట స్కూల్ యందు వర్షాకాలంలో వానలతో పాఠశాలలో ఆవరణలో గడ్డి వేపుగా పెరిగింది. దీంతో దోమలు పెరిగే అవకాశం ఉన్నందున తూప్రాన్ మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ ముదిరాజు ఆదేశాల మేరకు గడ్డిమందును పిచికారి చేశారు. తూప్రాన్‌లోని అతి పురాతనమైన నల్లాల భావి యందు మొరం మట్టి వేసి చదును చేశారు. ఆ తర్వాత ట్యాంకర్‌తో నీళ్లు పోశారు.

ప్రజాపాలన దినోత్సవానికి పగడ్బందీ ఏర్పాట్లు

- కేశవరావు పర్యటన రద్దు,
- హాజరు కానున్న వ్యవసాయ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి
- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





నవతెలంగాణ-హవేలి ఘనాపూర్

ప్రజా పాలన దినోత్సవ ఏర్పాట్లు పగడ్బందీగా నిర్వహిస్తున్నట్లు మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. సమీకృత కలెక్టరేట్‌లో సెప్టెంబర్ 17వ తేదిన నిర్వహించే ప్రజాపాలన దినోత్సవ కార్యక్రమానికి ప్రభుత్వ సలహాదారు కే.కేశవరావు హాజరు కావాల్సి ఉండగా, అనివార్య కారణాల వల్ల కేశవరావు పర్యటన రద్దయిందని కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వ్యవసాయ కమిషన్ చైర్మన్ ఎం. కోదండ రెడ్డి హాజరై జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారని కలెక్టర్ తెలిపారు.ప్రజా పాలన దినోత్సవ కార్యక్రమానికి విచ్చేసే ఆహ్వానితులకు, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్నీ ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

సోమవారం ప్రజావాణి కార్యక్రమం రద్దు

నవతెలంగాణ-హవేలీ ఘనపూర్

సమీకృత కలెక్టరేట్ నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం ఈ నెల 16వ తేదిన రద్దు అయినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు ప్రతి సోమవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజల సమస్య పరిష్కారం కోసం ప్రజావాణి నిర్వహించడం జరుగుతుందని, సోమవారం మిలాద్ -ఉన్ నబీ పండుగ ఉన్నందున ఆ రోజు సెలవు దినం కావున కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజావాణి నిర్వహించడం జరగదని ప్రజలు ఈ విషయాన్ని గమనించి కలెక్టరేట్ కార్యాలయానికి ఎవరు కూడా రావద్దని తెలిపారు.

అనాథ బిడ్డలకు డాక్టర్ ఆర్థిక సహాయం



నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రానికి చెందిన చెరివిరాల శ్రీనివాస్ మృతి చెందగా, అనాథలైన పిల్లల విషయం తెలుసు కున్న డాక్టర్ శ్రీనివాస్ రూ.5000ల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. తల్లిదండ్రులు లేక అనాథలుగా మిగిలిన ఆడ బిడ్డలకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ధైర్యం కోల్పోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో జిపి స్వామి, చీకోటి వెంకటేశం, చల్మేటి ప్రసాద్, పంచాంగం రమణ, తదితరులు పాల్గొన్నారు.

కౌన్సిలర్‌ను పరామర్శించిన ఎమ్మెల్సీ



నవతెలంగాణ-హవేలి ఘనాపూర్

మెదక్ మున్సిపల్ 5వ వార్డు కౌన్సిలర్ మామిళ్ల అంజనేయులు అమ్మ మామిళ్ళ గంగమ్మ ఆదివారం మరణించారు. హవేలి ఘనపూర్ మండలం జక్కన్నపేట్ గ్రామంలో ఎమ్మెల్సీ శేరి శుభాష్ రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు ఎం.దేవేందర్ రెడ్డిలు మామిళ్ళ గంగమ్మ మృతి పట్ల సంతాపం పప్రకటించి, కౌన్సిలర్‌ను పరామర్శించారు. వారి వెంట మహీంద్రా కార్మిక సంఘం మాజీ అధ్యక్షులు ఎం. మదన్ మోహన్ రావు, మున్సిపల్ కౌన్సిలర్లు జయరాజు, బీమరి కిషోర్, నాయకులు భీంరావు, మాజీ సర్పంచ్ చామంతుల సత్యనారాయణలు, నాయకులు తదితరులు పరామర్శించారు.

పెరాలసిస్ బాధితుడికి దాతల సహకారం

- నవతెలంగాణ కథనానికి స్పందన
- ఆదుకోవాలని వేణుగోపాల్ కుటుంబ సభ్యుల వేడుకోలు






నవతెలంగాణ - తూప్రాన్

తూప్రాన్ మున్సిపాలిటీలోని పోతరాజుపల్లికి చెందిన గోపి వేణుగోపాల్ అనే వ్యక్తి అనారోగ్యానికి గురి కాగా, కుటుంబానికి ఆర్థిక సాయమందించాలని భార్య అనురాధ, పిల్లలు, తల్లి దాతలను ఆదుకోవాలని వేడుకున్నారు. వేణుగోపాల్ కుటుంబ సభ్యుల దీనస్థితిని వివరిస్తూ 'నవతెలంగాణ దినపత్రిక'లో ప్రచురితమైన కథనానికి చేసిన స్పందించిన పాఠకులు సుమారుగా రూ.15 వేల ఆర్థిక సహాయంతో పాటు 2 క్వింటాళ్ల బియ్యం వేణుగోపాల్ కుటుంబ సభ్యులకు అందించారు. దాతలెవరైనా ఉంటే గూగుల్ పే,ఫోన్ పే నెంబర్ 70325 94685 (చెట్లపల్లి స్వామి)కుగాని, బ్యాంక్ అకౌంట్ నెంబర్ 923010038709314 యాక్సిస్ ఖాతా నంబర్‌కుగాని సహాయం చేసి తమ కుటుంబాన్ని ఆఆదుకోవాలని గోపి వేణుగోపాల్ కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు.

గల్లీ క గణేషుడు గంగమ్మ ఒడిలోకి

ఎల్లమ్మ కమాన్ దుర్గామాత కాలని వినాయకుడి నిమజ్జనం



నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ పట్టణంలోని ఎల్లమ్మ కమాన్‌లోని దుర్గామాత కాలనీ గల్లీక వినాయక నవరాత్రులు ముగించుకొని ఆదివారం రోజున కాలాన్ని వాసులు నిమజ్జనానికి నిమజ్జనం వినాయకుడి నిమజ్జనం భారీ ఊరేగింపుతో తూప్రాన్ పట్టణంలోని పురవీధుల గుండా కండ్లు చెమ్మగిల్లెల వినాయకుడి నిమజ్జనం చేశారు.అనంతరం వినాయకుని ఊరేగింపు బయలుదేరడానికి ముందు లారీకి కొబ్బరికాయ కొట్టి గుమ్మడికాయతో పూజలు చేసిన కాలనీ అధ్యక్షులు కృష్ణారెడ్డి ,అబ్బూరి బాలేష్ లు అనంతరం ఎంతో అట్టహాసంగా ముందుకు సాగిన ఊరేగింపు , వివిధ రకాల ప్రత్యేక పూజలతో ఘనంగా పూజించిన గణేశుని కి గణేష్ మండలి సభ్యులు,కాలనీ సభ్యులు వీడుకోలు పలికారు. చిన్నలు, పెద్దలు, మహిళలు నృత్యాలు చేశారు.బాణాసంచా కాలుస్తూ పుర వీధుల్లో భారీ కంటైనర్ లారీ పైన వినాయకుడిని ఊరేగించారు.అనంతరం గంగమ్మ ఒడిలో నిమజ్జనం చేశారు. వినాయకుని విగ్రహ దాత నరసింహారెడ్డి , నవరాత్రి ఉత్సవాలలో భాగంగా వినాయకుడి వద్ద ప్రతిరోజు నిత్యాన్నదానం కార్యక్రమం దాత ఇమాంపూర్ మాజీ ఉపసర్పంచ్ గంజి స్వామి, కాలనీవాసులకు ప్రత్యేక డ్రెస్సుల టైలర్ దాత కాలనీ అధ్యక్షులు కృష్ణారెడ్డి,అబ్బూరి బాలేష్, కార్యక్రమ నిర్వాహక ఇంచార్జ్ కాశిరెడ్డి ,అనంతరం నిర్వహించిన లడ్డు వేలం పాటలో 1,56,000. వేలకు లడ్డును చంటి గౌడు దక్కించుకున్నరు, టోకెన్ లడ్డుని స్వామి గౌడ్ దక్కించుకున్నారు.నిమజ్జనం కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు కృష్ణారెడ్డి,అబ్బూరి బాలేష్ , నరసింహారెడ్డి , కాశిరెడ్డి , చంటిగౌడ్ , లింగం, చందు నాయక్ , పెద్ద ఎత్తున పాల్గొన్న కాలనీ వాసులు మహిళలు పురుషులు, యువకులు చిన్నారులు , ఉమ్మడి కుటుంబంల పాల్గొన్న దుర్గామాత కాలనీ వాసులు పాల్గొన్నారు.

వారోత్సవ ముగింపు సభను విజయవంతం చేయాలి

- సీపీఐ(ఎం) మెదక్ జిల్లా కార్యదర్శి మల్లేశం



నవ తెలంగాణ-మెదక్ టౌన్

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల ముగింపు సభను విజయవంతం చేయాలని సీపీఐ(ఎం) పార్టీ మెదక్ జిల్లా కార్యదర్శి ఎ. మల్లేశం అన్నారు. మెదక్ పట్టణంలోని కేవల్ కిషన్ భవన్‌లో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. మెదక్ జిల్లాలో గతవారం రోజులుగా సెప్టెంబర్ 10 ఐలమ్మ వర్ధంతి నుండి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలు అన్ని మండల కేంద్రాల్లో, వివిధ ప్రాంతాల్లో 17వ తేదీ వరకు కొనసాగుతాయన్నారు. తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల ముగింపు సందర్భంగా సెప్టెంబర్ 17న చేగుంట మండలంలోని పొలంపల్లిలోని కేవల్ కిషన్ సమాధి వద్ద ముగింపు సభ ఉంటుందన్నారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ భూపాల్ హాజరవుతారన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం భూమి, భుక్తి కోసం, విముక్తి కోసం జరిగిందన్నారు. భూస్వాముల, పెత్తందార్ల జాగీరుదారుల అన్యాయానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున తెలంగాణ ప్రాంతంలో కమ్యూనిస్టుల నాయకత్వాన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం జరిగిందన్నారు. ఈ పోరాటంలో 10వేల ఎకరాల భూమి పంచడం జరిగిందన్నారు. అనేక రైతాంగ పోరాటాలు జరిగాయన్నారు. ఈ వారసత్వాన్ని పునికిపుచ్చుకున్న కేవల్ కిషన్ మెదక్ జిల్లాలో పేదల కోసం, అంటరానితనం కోసం అనేక పోరాటాలు నిర్వహించారన్నారు. కావున సెప్టెంబర్ 17 జరిగే బహిరంగ సభను ప్రజలు ఉద్యోగులు, కార్మికులు, శ్రేయోభిలాషులు పాల్గొని సభను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మెదక్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి. బస్వరాజు, కె. నర్సమ్మ, జిల్లా కమిటీ సభ్యులు జె. సంతోష్, నాయకులు సత్యం, రాణి, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో రాయిలపూర్ విద్యార్థుల ప్రతిభ



నవతెలంగాణ-కౌడిపల్లి

సంగారెడ్డి జిల్లా భానురులో పవర్ డ్రాగన్ షోటోకాన్ కరాటే అకాడమీ ఆఫ్ ఇండియా వారు ఆదివారం నిర్వహించిన రాష్ట్రస్థాయి కరాటే పోటీలలో కౌడిపల్లి మండలం రాయిలపూర్ జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల విద్యార్థులు అండర్ 14 కాటాస్ విభాగంలో ధనుశ్రీ పల్లవి, భావన, గోల్డ్ మెడల్, అర్చన, కృష్ణవేణి, సిల్వర్ మెడల్, మనోజ్ రాజ్, ప్రవీణ్ బ్రౌన్ మేడల్స్ సాధించి ఘన విజయం సాధించారు. అంతేకాకుండా అండర్ 14 విభాగంలో టీం ఛాంపియన్ షిప్ కూడా కైవశం చేసుకొని ఛాంపి యన్షిప్ ట్రోఫీ సాధించారు. వీరు గత రెండు సంవ త్సరాలుగా స్థానిక ఉన్నత పాఠశాలలో కరాటే మాస్టర్ భూపాల్ వద్ద శిక్షణ పొందుతున్నారు. పోటీల్లో గెలుపొం దిన విద్యార్థులను నిహాన్ షోటోకాన్ కరాటే క్లబ్ ఆఫ్ ఇండియా చీఫ్ రవీందర్ కుమార్, చైర్మన్ గోపాల్ యాదవ్, టోర్నమెంట్ ఆర్గనైజర్ లక్ష్మణ్ యాదవ్, గెలుపొందిన విద్యార్థులను మేడిల్స్, సర్టిఫికెట్స్ చాంపియన్షిప్ ట్రోఫీ అందించి వారిని అభినందించారు. గవర్నమెంట్ స్కూల్ విద్యార్థులకు ప్రోత్సాహం ఉంటే రాష్ట్రస్థాయి కాదు జాతీయ అంతర్జాతీయ స్థాయిలో కూడా మెడిల్స్ సాధిస్తారని పీడీ రాథోడ్ ప్రతాప్ సింగ్, కౌడిపల్లి సీనియర్ కరాటే మాస్టర్ సంతోష్ కుమార్ తెలిపారు. రాష్ట్రస్థాయిలో గెలుపొం దినందుకు రాయిలపూర్ ఉన్నత పాఠశాల ప్రధానోపా ధ్యాయురాలు లవీన జ్యోతి, పిఈటి కృష్ణగౌడ్, ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలిపారు.

గోవింద నామస్మరణతో మార్మోగిన శ్రీ కళ్యాణ వెంకటేశ్వర క్షేత్రం

- వైభవంగా శ్రవణ నక్షత్ర వేడుకలు, విశేష పూజలు



నవతెలంగాణ-వర్గల్

శ్రవణ నక్షత్రం సందర్భంగా ప్రసిద్ధ వర్గల్ శ్రీ కళ్యాణ వేంకటేశ్వర క్షేత్రంలో ఆదివారం శ్రవణ నక్షత్ర విశేష పూజలు వైభవంగా చేశారు. ఈ సందర్భంగా శ్రీదేవి, భూదేవి సమేతులైన శ్రీ స్వామివారికి విశేష పంచామృతాభిషేకం, గణపతి హెూమం, లక్ష తులసి అర్చన తదితర కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామున శ్రవణ నక్షత్ర మహెూత్సవ వేడుకలకు ఆలయ వ్యవస్థాపక చైర్మన్, బ్రహ్మశ్రీ యాయవరం చంద్రశేఖర శర్మ సిద్ధాంతి అంకురార్పణ చేయగా, వేద గురువులు జోషి హరీష్ శర్మ, సుదీర్ శర్మల ఆధ్వర్యంలో నక్షత్ర వేడుకలు కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకుంటే అద్భుత ఫలితాలు ఉంటాయని, లోక కళ్యాణార్థమై నిర్వహిస్తున్న శ్రవణ నక్షత్ర మహెూత్సవంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా భాగస్వాములైన ప్రతి ఒక్కరిపై స్వామివారి సంపూర్ణ ఆశీస్సులు ఉంటాయని సిద్ధాంతి చంద్రశేఖర శర్మ స్పష్టం చేశారు. కాగా క్షేత్ర సముదాయానికి విశేష సంఖ్యలో తరలివచ్చిన భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్థప్రసాదాలతో పాటు మహా ప్రసాదం అందజేశారు.

ఇన్సూరెన్స్ చెక్కులను అందజేసిన మాజీ ఎమ్మెల్యే



నవతెలంగాణ - హవేలి ఘనాపూర్

హవేలి ఘనపూర్ మండలం శమ్నాపూర్ గ్రామానికి చెందిన సిద్దిరాములు ఇటీవల ప్రమాదవశాస్తు పిడుగు పడి చనిపోయారు. ప్రమాదవశాస్తు చనిపోయిన కార్యకర్తల కుటుంబ సభ్యులకు బీఆర్ ఎస్ పార్టీ సభ్యత్వ ఇన్సూరెన్స్ చెక్కును మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి అందజేశారు. చెట్ట బోయిన సిద్దిరాములు భార్య బాలమణికి రూ.2 లక్షల బీఆర్ఎస్ పార్టీ ఇన్సూరెన్స్ చెక్కును మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ప్రతి కార్యకర్త కుటుంబానికి పార్టీ ఇన్సూరెన్స్ చెక్కు కొండత భరోసా నిస్తుందన్నారు. పార్టీ కార్యకర్త చనిపోతే రెండు లక్షల రూపాయల బీమా అందిస్తున్న ఏకైక పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని అన్నారు. ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు ఎం లావణ్య రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ మార్గం అంజనేయులు, మెదక్ పిఎసిఎస్ చైర్మన్ హన్మంత్ రెడ్డి, హవ్లెలిఘనపూర్ మండల పార్టీ అధ్యక్షులు సిహెచ్. శ్రీనివాస్ రెడ్డి,షమ్నాపూర్ మాజీ సర్పంచ్ లింగం, నాయకులు కిషన్ గౌడ్, ఎలక్షన్ రెడ్డి, నవీన్, రాములు, జహంగీర్,రాంరెడ్డి, రవీందర్ రెడ్డి, రవి, దుర్గయ్య, కిష్టయ్య గౌడ్, సిద్దయ్య వినయ్ గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

భాదిత కుటుంబాన్ని ఆదుకున్న డాక్టర్ మోహన్ నాయక్



నవతెలంగాణ-హవేలి ఘనాపూర్

బతుకుదెరువు కోసం దుబాయ్ వలస వెళ్లిన హవేలిఘనపూర్ మండల పరిధిలోని సుల్తాన్ పూర్ తాండకు చెందిన రామవత్ వాసురామ్ (35) గత వారం రోజుల క్రితం మృతి చెందాడు. ఈ విషయం తెలిసిన డాక్టర్ మోహన్ నాయక్ మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు. మృతుని కుటుంబ సబ్యులకు రూ. 5 వేల ఆర్థిక సహాయంతో పాటు 25 కిలోల బియ్యం, ఒక నెలకు సరిపడా నిత్యావసర సరుకులు డాక్టర్ మోహన్ నాయక్ అందజేశారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల నాయకులు శ్రీను నాయక్ మాట్లాడుతూ డాక్టర్ మోహన్ నాయక్ దృష్టికి సమస్యను తీసుకెళ్లగా వెంటనే స్పందించి మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించడం అభినందనీయమన్నారు. మృతుని కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో యువ నాయకులు శ్రీనివాస్ నాయక్,శానిక్ష ఫౌండేషన్ అధ్యక్షులు శివ నాయక్, యువ నాయకులు శ్రీను నాయక్,తరుణ్ నాయక్,వినోద్ నాయక్, మంగ్యా నాయక్, రవి నాయక్, భాస్కర్ నాయక్, భిష్మ నాయక్ నాయక్, లచ్చిరం నాయక్,రమేష్, చందిరం నాయక్ తాండవాసులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



- తాజా మాజీ ఎంపీపీ పాండు గౌడ్

నవతెలంగాణ-మర్కుక్

మండలంలోని పాములపర్తి గ్రామానికి చెందిన రాజంగారి కిష్టవ్వ అనారోగ్యంతో మృతి చెందింది ఆదివారం మర్కుక్ మాజీ ఎంపీపీ పాండు గౌడ్ , మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆర్థిక సహాయం అందజేశారు.ఆయనతో పాటు బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పిట్ల మహేష్,మేకచెవుల కరుణాకర్, కర్రోల నర్సింలు, కొండనోళ్ళ నర్సింలు,కర్రోల్ల రవి, శిగురుపల్లి కృష్ణ,దుబ్బాసి మహేష్, కొండనోళ్ల కరుణాకర్, బాలస్వామి అక్కారం నర్సయ్య,శర్దని మల్లేష్, మొద్దు మహేష్, కర్రోల బాలకృష్ణ రాజంగారి బాబు,గిద్దల బిక్షపతి, మహేష్, నర్సింలు, తదితరులున్నారు

లచ్చపేటలో విశేష పూజలు



నవతెలంగాణ -దుబ్బాక

దుబ్బాక పురపాలిక పరిధిలోని లచ్చపేట 11వ వార్డులో డీలర్స్ తేలు సునిత ఆధ్వర్యంలో నెలకొల్పిన 'గల్లీ గణేష్ యూత్' గణేష్ మండపం వద్ద అదివారం మహిళలు 18 రకాల హారతులతో నైవేద్యంగా 41 రకాల స్వీట్లు, పిండి వంటలను సమర్పించారు. ప్రతిరోజు నిత్య పూజలు పుష్పార్చన, కుంకుమార్చన చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పలు మహిళా సంఘాల సభ్యురాల్లు పాల్గొన్నారు.

యంగ్ రెబల్ యూత్ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ



నవతెలంగాణ -నంగునూరు

నంగునూరు మండలం అక్కెనపల్లి గ్రామంలో యంగ్ రెబల్ యూత్ ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవా లలో భాగంగా ఆదివారం అన్నప్రసాద వితరణ కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా యంగ్ రెబల్ యూత్ ఉత్సవ కమిటీ సభ్యులు గణనాథునికి ప్రత్యేక పూజలు గావించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించి గణనాథుని కృపా కటాక్షములను పొందారు. ఈ కార్యక్రమంలో యంగ్ రెబల్ యూత్ సభ్యులు గుండబోయిన రవి, చామంతుల దాసు, గుండబోయిన శివ, నెల్లుట్ల రాజు, వర్కోలు శ్రావణ్, అప్పీస గణేష్, బైరి రాజు, అప్పీస కిషన్, బైరి రాకేష్, గుడికందుల నితీష్, పూదరి వంశీ తదితరులు పాల్గొన్నారు.

లడ్డూను దక్కించుకున్న కౌన్సిలర్ నారాయణ గుప్తా

- 1.08 వేలు పలికిన లడ్డు వేలం పాట



నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ పట్టణంలోని ఆర్యవైశ్య సంఘం వినాయక విగ్రహం వద్ద లడ్డు వేలం పాటలో ఐవిఎఫ్ రాష్ట్ర కోశాధికారి, మున్సిపల్ కౌన్సిలర్ కొడిప్యాక నారాయణ గుప్తా 1.08 వేలకు లడ్డూను ఆదివారం రోజు నిర్వహించిన వేలంపాటలో దక్కించుకున్నారు.టోకెన్ లడ్డు నర్సిని సందీప్‌కు లడ్డు వచ్చినట్లు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కోపూరు శ్రీనివాస్ తెలిపారు. వేలంపాటలో దక్కించుకున్న లడ్డును కౌన్సిలర్ కొడిప్యాక నారాయణ గుప్తాను ఆర్యవైశ్య సంఘం నుండి అతని ఇంటి వద్దకు బ్యాండ్ మేళాలతో తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో ఐవిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు కంటాల రాజేశ్వర్ గుప్తా, బుక్క విజయకుమార్, ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి పల్లెర్ల బాలేష్ కుమార్, చందా నారాయణ, మాలి కుమార్, నవోదయ శ్రీనివాస్, ఉప్పల అశోక్, ఉప్పల నరసింహులు, దేవత శ్రవణ్, సాగర్,హరీష్ కుమార్, యశ్వంత్ కుమార్, నాగరాజు, వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు.

మట్టి గణపతులను పూజిద్దాం పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

- దేశబోయిని నర్సింహులు



నవతెలంగాణ-గజ్వేల్

సేవా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గత 06 సంవత్సరాలుగా మట్టి గణపతిని ఏర్పాటు చేసుకుంటున్న సిద్ధివినాయక యూత్ నిర్వాహకులను సన్మానించి జిల్లా బాలల సంక్షేమ సమితి సభ్యులు, జాతీయ యువజన అవార్డు గ్రహీత దేశబోయిని నర్సింహులు మాట్లాడుతూ ప్లాస్టర్ ప్యారిస్తో ముప్పుందని స్వచ్ఛమైన మట్టితో చేసిన గణపతినే ప్రతి ఒక్కరు ప్రతిష్టించి పర్యావరణంలో అందరు బాగా స్వాములు కావాలని పిలుపునిచ్చారు. యువజన సంఘము ద్వారా మొక్కలు నాటడం, రక్తదానం మొదలగు సామాజిక కార్యక్రమాల ద్వారా గ్రామంభివృద్ధిలో భాగస్వామ్యం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో మంతురి నాగరాజు, మైలారం సిద్ధివినాయక యూత్ సభ్యులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు

రెహమత్‌కు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు



నవ తెలంగాణ- గజ్వేల్

గురు పూజత్సవం సందర్భంగా సిద్ధిపేటలో ట్రస్మా ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఉత్తమ ఉపాధ్యాయలకు అవార్డులు ఇవ్వడం జరిగింది. ఇందులో గజ్వేల్‌కు చెందిన ప్రగతి స్కూల్ ప్రిన్సిపాల్ రెహమత్‌కు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు, ఎమ్మెల్సీ వంటేరు యాదవరెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉత్తమ సేవలు అందించి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందుకున్న వారికీ అభినందనలు తెలిపారు. పిల్లలకు ఉజ్వల భవిష్యత్తు అందించే బాధ్యత ప్రతి ఉపాధ్యాయుని మీద ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రగతి స్కూల్ విద్యాసంస్థల చైర్మన్ అంబదాస్ పాల్గొన్నారు.

ప్రభుత్వాలు కుల వృత్తులను ప్రోత్సహిస్తేనే వారికి మనుగడ

రాష్ట్ర కుమ్మరి సంఘం ప్రతినిధి దరిపల్లి చంద్రం



నవ తెలంగాణ-సిద్ధిపేట

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుల వృత్తులను ప్రోత్సహిస్తేనే వారికి మనుగడ ఉంటుందని, సమాజంలో ఆర్థిక, ఉద్యోగ, రాజకీయపరంగా కుల సంఘాలు ఎదిగితేనే ప్రయోజనం ఉంటుందని రాష్ట్ర కుమ్మరి సంఘం ప్రతినిధి ధరిపల్లి చంద్రం అన్నారు. పట్టణ కేంద్రంలో ఓ ప్రవేట్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటుచేసిన శాలివాహన కుమ్మర్ల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాజకీయాలకతీతంగా ప్రతి ఒక్కరు కులాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేసే విధంగా పని చేయాలని, కులవృత్తులను చిన్న చూపు చూడకూడదన్నారు. సమాజంలో కులవృత్తులకు విలువలతో కూడిన మంచి భవిష్యత్తు ఉన్నదన్నారు. కుమ్మర్ల కులాలలో నైపుణ్యం కలిగిన విద్యావంతులు, మేధావులు ఉన్నత స్థాయి కలిగిన వారు ఉన్నారని, అలాంటి వారు బయటకు వస్తేనే కుల బలం నిరూపించుకునే శక్తి ఉంటుందన్నారు. రాజకీయపరంగా ఎదగాలంటే ముందుగా కుల సంఘాలు, విద్యార్థులతోనే సాధ్యమన్నారు. అనంతరం కుమ్మరి కుల ఉద్యోగులను, ప్రముఖులను ఆయన సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాల నాయకులు వేలాద్రి, లక్ష్మి, రాములు, సంతోష్, జిల్లా నాయకులు నాగరాజు, తరిగొప్పుల రామ చంద్రం, దరి పల్లి బిక్షపతి, సత్యం, నగేష్, కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అనంతపద్మనాభ స్వామి వార్షికోత్సవానికి ఎంపీకి ఆహ్వానం



నవ తెలంగాణ- రాయపోల్

రాయపోల్ మండలం ఎల్కల్ గ్రామంలో గల శ్రీ శ్రీ అనంత పద్మనాభ స్వామి వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించే వ్రతం, సుదర్శన హెూమం, కళ్యాణం మహెూత్సవం నిర్వహించడం జరుగుతుంది.ఆదివారం మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావుకి హైదరాబాద్ తన నివాసంలో కలిసి ఆహ్వాన పత్రిక అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాయపోల్ బిజెపి మండల అధ్యక్షులు రాజాగారి రాజా గౌడ్, ఓబిసి మండల కార్యదర్శి బిళ్ళకుదురు ప్రసాద్, సీనియర్ నాయకులు బర్కి కుమార్, బూత్ అధ్యక్షులు పిట్ల బాలమల్లు, బర్కం వీరేశం, బర్కం జహంగీర్ పాల్గొన్నారు.

ఆదర్శ విద్యాలయ సిబ్బంది బదిలీ



నవతెలంగాణ-బెజ్జంకి

మండల కేంద్రంలోని ఆదర్శ విద్యాలయ భోధన సిబ్బంది శనివారం బదిలయ్యారు. ఆదర్శ విద్యాలయ ప్రారంభం నుంచి పాఠ్యంశాలు భోదించిన సిబ్బందికి ప్రభుత్వం బదిలీ ఉత్తర్వులు జారీ చేయడంతో ప్రధానాచార్యులు హర్జీత్ కౌర్,బాలయ్య,మల్లయ్య, గోపాల్ రావు,బాబు జాన్, మధుకర్, తిరుపతి, వేణు ప్రసాద్, రత్నాకర్, పలువురు సిబ్బంది బదిలయ్యారు.

ఉపాధ్యాయుడికి కాచం ఫౌండేషన్ అవార్డు



నవతెలంగాణ- గజ్వేల్

జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా ఆదివారం హైదరాబా దులో కాచం ఫౌండేషన్ వారు పలువురు ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. దౌల్తాబాద్ మండల కేంద్రంలో ఉన్న ఆదర్శ పాఠశాలలో విధు లు నిర్వహిస్తున్న తెలుగు ఉపాధ్యాయులు నరేందర్ కు ఘనంగా సన్మానిం చారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో అరుదైన కాచం ఫౌండేషన్ అవార్డును దక్కించు కున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ నేత ప్రకాష్, కాచం ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కాచం సత్యనారాయణ గుప్త, విశ్వంభర పత్రిక ఎడిటర్ రావికంటి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ సెక్రటరీ దయాకర్ రావు పాల్గొన్నారు.

శ్రీశైలంను కలిసిన గజ్వేల్ కాంగ్రెస్ నేతలు



నవతెలంగాణ- గజ్వేల్

ఆదివారం గాంధీ భవన్లో పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ బాధ్యతలు చేపట్టిన సం దర్భంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కూన శ్రీశైలం గౌడ్‌ను గజ్వేల్ కాంగ్రెస్ నాయ కులు మహేష్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. గజ్వేల్‌లో పార్టీని బలోపేతం చేయాలని సూచించినట్లు ఆయన తెలిపారు. కాంగ్రెస్ సంక్షేమ పథకాలను ప్రజలకు అందేలా చూడాలని ఆయన కోరినట్లు మహేష్ తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ రాష్ట్రంలో నియోజకవర్గాల్లో బలపడుతుందని ఆయన అన్నట్టు తెలిపారు.


ఖాళీ పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం


నవతెలంగాణ -నంగునూరు

నంగునూరు మండల పరిధిలోని అక్కెనపల్లి మోడల్ స్కూల్ గర్ల్స్ హాస్టల్‌లో ఖాళీ పోస్టుల కు దరఖాస్తు చేసుకోవాలని మండల విద్యాధికారి తగిరెడ్డి దేశిరెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసిస్టెంట్ కుక్ 2, ఒక వాచ్ మెన్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని వాటిని తాత్కాలిక ప్రాతిపాదికన పనిచేయడానికి దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఆయా పోస్టులకు దరఖాస్తు చేసుకునేందుకు స్థానిక మహిళలు అర్హులని ఏడో తరగతి ఉత్తీర్ణులై ఉండాలని తెలిపారు. ఈనెల 20వ తేదీ లోపు సంబంధిత ధ్రువపత్రాలను జతపరిచి అక్కెనపల్లి మోడల్ స్కూల్ గర్ల్స్ హాస్టల్ లో అందచేయాలని సూచించారు.

ఇప్పుడిప్పుడే ఆదరణ, అంతలోనే ఆవిరి

- గజ్వేల్ అర్బన్ పార్కులో త్రిబుల్ ఆర్ రోడ్ మార్గం
- చెదిరిపోనున్న కేసీఆర్ కల











నవ తెలంగాణ-గజ్వేల్

ఇప్పుడిప్పుడే ఆదరణ పొందుతున్న అర్బన్ పార్కు అప్పుడే ఆ దృశ్యాలు ఆవిరి అయిపోతున్నాయి. ఎన్నో కలల మధ్య ఈ పార్కు గత ప్రభుత్వం ఆవిష్కరించింది. ప్రజలు ఎన్నో ఆశలు ఎన్నో కలలు కంటూ ఈ పార్కు చూసేందుకు వివిధ జిల్లాల నుంచి తరలివచ్చి తిలకిస్తున్నారు. ఐఏఎస్ ఐపీఎస్ అధికారులు సైతం తిలకించి తమ ప్రాంతంలో నిర్మాణం చేపడతామని చెప్పి వెళ్లారు. మాజీ సీఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా మానసపుత్రికగా చెప్పుకొనే 175 ఎకరాలలో ఏర్పాటుచేసిన అర్బన్ పార్క్ కల ఇప్పుడు చెదిరిపోనున్నది. త్రిబుల్ ఆర్ రింగ్ రోడ్డు పూర్తిగా అర్బన్ పార్క్ నుండే రావడంతో కేసీఆర్ అందులో ఏర్పాటు చేసిన పచ్చని ప్రకృతి, పక్షులు, కాటేజీలు, విగ్రహాలు కనుమరుగు కానున్నాయి. కోట్లాది రూపాలను వెచ్చించి కెసిఆర్ ఈ పార్కును తీర్చిదిద్దారు. వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కలెక్టర్లు ఎస్పీలు, సిఎస్‌లు ఈ పార్కును సందర్శించి కితాబులిచ్చారు. అద్భుతమైన పార్కు, చిత్రాలు నిలిపిన ఏ పార్కు కొద్ది నెలల్లోనే కనుమరుగు కానున్నది. గజ్వేల్ నియోజకవర్గం లోని 70 ఎకరాల్లో అటవీ భూమిని త్రిబుల్ ఆర్‌కు తీసుకుంటున్నారు. గత సంవత్సరం నుంచి అర్బన్ పార్క్ ప్రజల ఆదరణ పొందుతున్న తరుణంలో త్రిబుల్ ఆర్ రోడ్ వచ్చి కాకిలా తనుకుపోతుంది. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్‌కున్న ఏకైక పార్కు ఇది. ఈ పార్కు నుండి 100 మీటర్ల వెడల్పుతో రీజనల్ రింగ్ రోడ్డు నిర్మాణం జరుగుతుండగా పార్కు మధ్యలో నుంచి ఈ రోడ్డు ప్రతిపాదించారు. 40 ఎకరాల వరకు ఈ పార్కు భూమిని సేకరించి ఉన్నారు. మిగతా 30 ఎకరాల భూమి మున్సిపల్ సమీపంలో ఉన్న సంగాపూర్, వర్గల్ మండలం మైలారం పరిధిలోని మరికొంత భూమిని సేకరించనున్నారు.

మున్సిపాలిటీ పరిధిలోని అర్బన్ పార్కు రూపు కోల్పోనున్నది. ఈ పార్కు మధ్య నుంచే ట్రిపుల్‌ఆర్ నిర్మాణానికి అలైన్మెంట్ సిద్ధం కాగా, ఈమేరకు అధికారులు ముందుకు సాగుతున్నారు. పార్కుకు ఆహ్లాదం కోసం వచ్చే సందర్శకులకు ఇబ్బంది కలగకుండా.. పార్కుపై నుంచి ట్రిపుల్ రోడ్డు కోసం బ్రిడ్జిని నిర్మించడానికి అధికారులు నిర్ణయించినట్లు తెలుస్తోంది. మెదక్ జిల్లాలో ఫారెస్ట్ 180 ఎకరాలు అటవీశాఖ భూమిని కోల్పోతుంది. ఇందులో 70 ఎకరాలు గజ్వేల్ ప్రాంతంలోనే తీసుకుంటున్నారు. రీజినల్ రింగ్ రోడ్డు ఉత్తర భాగంలోని ఉమ్మడి నల్గొండ జిల్లాతోపాటు ఉమ్మడి మెదక్ జిల్లా పరిధిలోని ట్రిపుల్‌ఆర్ భూసేకరణలో అటవీ భూముల అంశం చర్చనీయాంశంగా మారుతోంది. మొత్తంగా 4,750 ఎకరాల భూసేకరణ లక్ష్యంగా ఉండగా, ఇందులో 180ఎకరాలు అటవీశాఖకు చెందినవే. ప్రత్యేకించి గజ్వేల్ ప్రాంతంలో 70ఎకరాల అటవీ భూమి ట్రిపు ల్‌అర్ నిర్మాణానికి సేకరించనున్నారు. ఇందులో భాగంగానే మున్సిపాలిటీ పరిధిలోని సంగాపూర్ గ్రామ సమీపంలో 282.5 ఎకరాల్లో వినూత్నంగా నిర్మించిన అర్బన్ పార్కు రూపం కోల్పోనున్నది.

వినూత్న తరహాలో పార్కు నిర్మాణం రూ.10కోట్లకుపైగా వ్యయంతో రాష్ట్రంలో మున్నెన్నడూ లేనివిధంగా వినూత్న తరహాలో రూపు కోల్పోనున్న గజ్వేల్లోని అర్బన్ పార్కు ఇదే. పార్కును నిర్మించారు. పార్కులో రాశి వనం, నక్షత్ర, స్మృతి వనాలతో పాటు యోగ, ధ్యాన మం దిరాలు, ఆటస్థలాలు, సైక్లింగ్ ట్రాక్, వాకింగ్ ట్రాక్, కాటేజీలు, గజబోలు, వాచ్వర్లు తదితర కొత్త హంగులతో తీర్చిదిద్దారు. ఇదే ప్రాంగణంలో ఉన్న సుమారు 11వ శతాబ్దం కాకతీయుల కాలం నాటి మల్కబావి సైతం పర్యాటక సొబగులను ప్రజలు ఆస్వాదిస్తున్నారు. ఈ క్రమంలోనే త్రిబుల్ ఆర్ ప్రతిపాదనలో ఉండడంతో ప్రజలు ఆశ్చర్యానికి గురవుతున్నారు.

ఈ పార్కుకు ఇప్పుడిప్పుడే ఆదరణ పెరుగుతుండగా, ట్రిపుల్‌ఆర్ నిర్మాణంతో రూపు కోల్పోతుండటం చర్చనీయాంశంగా మారుతోంది. 100మీటర్ల వెడల్పుతో రీజినల్ రింగు రోడ్డు నిర్మాణం జరుగు తుండగా, పార్కు మధ్యలో నుంచే రోడ్డు అలైన్మెంట్ ఖరారు చేశారు. సుమారుగా 30ఎకరాల వరకు పార్కులో భూమిని సేకరించనున్నారు. మిగతా 40 ఎకరాల మేర సంగాపూర్, మైలారం పరిధిలో సేక రించనున్నారు. ట్రిపుల్‌ఆర్ నిర్మాణం వల్ల భవిష్యత్తులో అర్బన్ పార్కుకు వచ్చే సందర్శకులకు ఇబ్బంది కలగకుండా ఉండేందుకు పార్కుపై నుంచి బ్రిడ్జిని నిర్మించడానికి నిర్ణయించినట్లు సమాచారం. బ్రిడ్జి నిర్మాణం ఎలా ఉండబోతుంది? నిజంగానే రోడ్డు వల్ల సందర్శకులకు ఇబ్బంది ఉండదా? అనే అంశంపై స్పష్టత రావాల్సి ఉన్నది. ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలు రెవెన్యూ శాఖ అటవీశాఖను కోరగా వివరాలను అందించింది. ఈ అంశంపై త్వరలోనే పూర్తిస్థాయి స్పష్టత రానుందని తెలుస్తున్నది. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో ఇష్టాసారంగా ఈ పార్కును గజ్వేల్ ప్రాంతంలో ఏర్పాటు చేశారు. ఇంతలోనే పార్కు ఆవిరి అయిపోతుందని ఎవరు ఊహించలేకపోయారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ -నంగునూరు

నంగునూరు మండలంలోని మగ్దూంపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2009-10 లో పదో తరగతి చదివిన పూర్వవిద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎక్కడెక్కడో స్థిరపడిన వారంతా ఒకచోట చేరి గత అనుభవాలు వారు నెమరు వేసుకున్నారు. ఈ సందర్భంగా సమయంలో చనిపోయిన ఉపాధ్యాయులకు, విద్యార్థులకు రెండు నిమిషాల మౌనం పాటించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రసాద్ రెడ్డి, లక్ష్మారెడ్డి, ఉపేందర్, రాజు, రామచంద్రం, మనోహర్,విష్ణు, బిక్షపతి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కరాటేలో సాయికృప విద్యార్థుల ప్రతిభ



నవతెలంగాణ-కొండపాక

కొండపాక మండల పరిధిలోని దుద్దెడ గ్రామానికి చెందిన సాయి కృప హై స్కూల్ విద్యార్థులు కరాటేలో ప్రతిభ చూపి సత్తాను చాటారు. ఆదివారం కరీంనగర్‌లో జరిగిన కటాస్ అండర్ -12 ఆల్ ఇండియా ఓపెన్ ఛాంపియన్షిప్‌లో సాయికృప పాఠశాలలో ఏడవ తరగతి చదువు తున్న అభిజ్ఞ , నిరూపం గౌడ్ గోల్డ్ మెడల్, అవంతిక సిల్వర్ మెడల్ గెలుచుకోగా ఆరో తరగతి చదువుతున్న అస్మిత కాంస్య పథకాన్ని కైవసం చేసుకున్నారు. జాతీయస్థాయి కరాటేలో ప్రతిభ చూపిన విద్యార్థులందరినీ సాయికృప ప్రిన్సిపల్ వనజ , పాఠశాల ఉపాధ్యాయ బృందం ప్రత్యేకంగా అభినందించారు.

విశ్రాంత పోలీసు అధికారుల సంక్షేమ సంఘం

- జిల్లా అధ్యక్షులుగా గురప్పగారి రాజులు



నవ తెలంగాణ-సిద్ధిపేట

విశ్రాంత పోలీసు అధికారులు సంక్షేమ సంఘం జిల్లా సిద్దిపేట పాలక మండలి కొత్తగా ఎన్నికైంది. సంఘం నూతన జిల్లా అధ్యక్షులుగా రిటైర్డ్ ఎస్ఐ గురప్పగారి రాజులు ఎన్నిక య్యారు. గౌరవ అధ్యక్షులుగా రిటైర్డ్ డీఎస్పీ బైరి అంజయ్య, గౌరవ సలహాదారులుగా రిటైర్డ్ ఎస్ ఐ ఉప్పరి రత్నం, ఉపాధ్యక్షులుగా మహమ్మద్ నశీర్ అద్దీన్, శ్రీరామ్ ఆంజనేయులు, కార్యదర్శిగా వీరారెడ్డి, సహాయ కార్యదర్శిగా మహమ్మద్ గౌస్ పాషా, మల్లయ్య, రామారావు, కోశాధికారిగా కందుకూరి విశ్వనాథ, కార్యవర్గ సభ్యులుగా వెంకట్ రెడ్డి, చంద్రయ్య, మాధవరెడ్డి, ఇంద్రసేనారెడ్డి, విశ్వనాథం లు ఎన్నికయ్యారు.

ఘనంగా గణపతి నవరాత్రి వేడుకలు



















నవ తెలంగాణ - సిద్ధిపేట

పట్టణంలోని కమాన్ వద్ద అంబికా ఫ్యామిలీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణపతి మండపంలో ప్రతిరోజు ఓ ప్రత్యేకమైన పూజలను నిర్వ హిస్తున్నారు. విద్యుత్ దీపాలతో, పువ్వులతో మండపాన్ని అలంకరించి సరస్వతి మాత విగ్రహాన్ని ఏర్పాటు చేసి సరస్వతి పూజలు నిర్వహించారు. వచ్చిన భక్తులకు అసోసియేషన్ కమిటీ తీర్థ ప్రసాదాలు అందించారు.

నవ తెలంగాణ- గజ్వేల్

యంగ్ స్టార్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహాగణపతి మండపంలో గణపతిని దర్శించుకుని గజ్వేల్ కాంగ్రెస్ యువ నాయకులు అనూప్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ గణపతి మండపం ఏర్పాటు అద్భుతంగా చేశారని ప్రతిరోజు వివిధ భక్తి కార్యక్రమాలు; సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్న వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల ప్రవీణ్, ఫారుక్ జానీ, సాయి, శివ, సందీప్, యంగ్ స్టార్ యూత్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-గజ్వేల్

వాసవి వినాయక్ నగర్‌లో ఏర్పాటు చేసిన మట్టి గణపతి విగ్రహం మండపంలో నవరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఆదివారం గణపతి పూజలో పాల్గొన్న ప్రముఖ వ్యాపారస్తులు త్రిబుల్ ఎక్స్ డీలర్ అత్తెల్లి రాజేశం, అత్తెల్లి శ్రీనివాస్, అత్తెల్లి బాలేష్ ,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణపతి అనుగ్రహంతో అందరూ బాగుండాలని పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వారు కోరారు. వాసవి వినాయక్ నగర్‌లో మట్టి గణపతి విగ్రహం ఏర్పాటు చేయడం అభినంద నీయమని ప్రతి ఒక్కరూ దైవ భక్తి కలిగి ఉండాలని గణపతి అనుగ్రహంతో అందరూ బాగుండాలని స్వామి వారిని వేడుకున్నామని అన్నారు.

నవ తెలంగాణ- గజ్వేల్

వినాయక నవరాత్రులు పురస్కరించుకొని హైద రాబాద్‌లోని ప్రసిద్ధి చెందిన బాలపూర్ గణేషునికి ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు దంపతులు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అయోధ్యలో రామమందిరం పోలిన విధంగా ఇక్కడ వినాయకుని డెకొరేషన్ సెట్టింగ్ కూడ అలాగే అద్భుతంగా ఉందన్నారు. ప్రతి వ్యక్తి సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నామ్మన్నారు.

నవతెలంగాణ-మర్కుక్

మండలపరిధిలోని పాములపర్తిలో గల ఎస్సీ కాలనీ ప్రతిష్ఠించిన వినాయక మండపాన్ని బీఆర్ఎస్ బీసీ సెల్ మర్కుక్ మండలాధ్యక్షులు మ్యాకల కనకయ్య ముదిరాజ్ ఆదివారం దర్శించుకొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొద్దు రవి , మల్లయ్య ,నర్సింలు, కిష్టయ్య, బాలేష్ ,మహేష్ ,మల్లేష్, బాబు ,బిక్షపతి,యుత్ సభ్యులు, తదితరులున్నారు.

నవ తెలంగాణ- గజ్వేల్

ఆదివారం గజ్వేల్ ఆర్ అండ్ ఆర్ కాలనీ పల్లెపహాడ్ వినాయక మండపం మిత్ర సేన యూత్ గణనాథునికి సిద్ధిపేట జిల్లా బీసీ సంఘం అధ్యక్షుడు కొమ్ము ఉమేష్ యాదవ్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గజ్వేల్ పట్టణంలో ఉన్న మల్లన్న సాగర్ ప్రజలు సుఖశాంతులతో ఉండాలని కుటుంబ సమేతంగా పూజ పాల్గొన్నారు. కార్యక్రమంలో మిత్ర సేన యూత్ సభ్యులు భక్తులు పాల్గొనడం జరిగింది.

నవ తెలంగాణ సిద్దిపేట అర్బన్

గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని సిద్దిపేట అర్బన్ మండలం ఏన్సాన్ పల్లి గ్రామంలోని గణపతి ఆలయం వద్ద బొమ్మ రెడ్డి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో సుమారు 23 వంటకాలతో 3000 మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఇంత పెద్ద ఎత్తున కార్యక్రమాన్ని నిర్వహించడం సంతోషంగా ఉందని ఈ సందర్భంగా గ్రామస్తులు అన్నదాతను అభినందించారు.

నవతెలంగాణ-మర్కుక్

మండల పరిధిలోని చేబర్తి గ్రామంలో గల వినాయక మండపాలను వంటి మామిడి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బబ్బూరి రాందాస్ గౌడ్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నగదు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ నాయకులు,తదితరులున్నారు.

నవతెలంగాణ- గజ్వేల్

ప్రతిరోజు 9 రాత్రులు వినాయక చవితి సందర్భంగా మొదటగా గణేశుడే పూజలు అందుకుంటారని గజ్వేల్ పట్టణ మాజీ సర్పంచ్ ఉప్పల పద్మా మెట్టయ్య అన్నారు. ఆదివారం లక్ష్మీ ప్రసన్న నగల్లో ఉప్పల పద్మ మెట్టయ్య ఆధ్వర్యంలో 108 వంటకాలతో గణేశునికి హారతి ఇచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గజ్వేల్ పట్టణ ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరుతూ 9 రోజులుగా అనేక కార్యక్రమాలను ఇక్కడ చేపట్టినట్లు ఆమె గుర్తు చేశారు. ప్రతిరోజు ఏదో ఒక కార్యక్రమం మహిళా భక్తులు భారీ సంఖ్యలో హాజరై కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ప్రత్యేక పూజలు ఏర్పాటు చేశామన్నారు. చివరి రోజు 108 వంటకాలతో గణేశునికి హారతి ఇచ్చామని ఆమె చెప్పారు. అంతే కాకుండా పండగలకు అతీతంగా ఏ కార్యక్రమం చేసిన గణేశుడే మొదటిగా ప్రత్యేక పూజలు అందుకున్న తర్వాత మిగతా కార్యక్రమాలు ఉంటాయని ఆమె చెప్పుకుచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో కౌన్సిల్ సభ్యులు ఉప్పల మెట్టయ్య, కాలనీ అధ్యక్షులు సదానందం, కాలనీ పెద్దలు రామ్ రెడ్డి, పీర్ల శ్రీనివాస్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
5
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
సోమవారం | 16 సెప్టెంబర్ 2024 | www.navatelangana.com


సీతారాం ఏచూరి మరణం దేశానికి తీరని లోటు



నవ తెలంగాణ- కొండపాక

సీపీఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి అకాల మృతి కమ్యూనిస్టు, కార్మిక సంఘాల ఉద్యమాలతో పాటు భారతదేశానికి తీరని లోటని సీఐటీయూ మండల కార్యదర్శి అమ్ముల బాలనర్సయ్య తెలిపారు. ఆదివారం రోజున దుద్దెడ ఎల్లమ్మ దేవస్థానం వద్ద గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల కమిటీ ఆధ్వర్యంలో రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే వామపక్ష భావజాలాన్ని ఉనికిపుచ్చుకొని సీఐటీయూలో అనేక పదవులు చేపట్టి ఉద్యమాన్ని నడిపించడంలో ముందున్నాడని కొనియాడారు ఆయన చూపిన దారులు ఆశయాలు ఉనికి పుచ్చుకొని ముందుకు సాగాలని అన్నారు. నిప్పులాంటిమనిషి కమ్యూనిస్టు యోధుడు మరణం చాలా బాధాకరమని అన్నారు. శ్రద్ధాంజలి ఘటించిన వారిలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు బర్మ కొమురయ్య మండల అధ్యక్ష కార్యదర్శులు పల్లె శ్రీనివాస్, జాలిగామ ప్రభాకర్,కమిటీ సభ్యులు ఆరుట్ల నర్సింలు,పిల్లి లచ్చవ్వ, పల్లెకనకవ్వ, రాజు, సుధాకర్, ఆంజనేయులు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు

మిలాద్ ఉన్ నబీ శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు



నవ తెలంగాణ - సిద్దిపేట

మహమ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా ముస్లింలకు మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు ఈద్ మిలాద్ ఉన్ నబీ శుభాకాంక్షలు తెలిపారు. ప్రవక్త జీవితం మానవాళికి ప్రేమ, సోదరభావం, ధర్మంపై స్ఫూర్తి కలిగి స్తోందన్నారు. తోటివారికి విశ్వాసం, నమ్మకం, సంరక్షణ, కరుణతో సేవ చేసినప్పుడే ప్రవక్త లక్ష్యం నెరవేరుతుందని పేర్కొన్నారు. ఈ పర్వదినం ప్రతి ఒక్కరిలో శాంతి, సౌహార్దాలను తీసుకురావాలని ఆకాంక్షించారు. మహమ్మద్ ప్రవక్త జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకుని సన్మార్గంలో నడుస్తూ, ఆయన బోధనలను సార్థకం చేయాలని సూచించారు

ఆరోగ్యమే మహాభాగ్యం



నవ తెలంగాణ- గజ్వేల్

ఆరోగ్యమే మహాభాగ్యమని, సూర్య నమస్కారాల గ్రూపు అసోసియేషన్ సభ్యులు రాజులు, నరసింహులు, బాలచంద్రం అన్నారు. ఆదివారం గజ్వేల్ పట్టణంలోని సూర్య నమస్కారాల గ్రూప్ సభ్యులకు ప్రముఖ వ్యాపారవేత్త కల్లూరు అశోక్ గుప్త ఆధ్వర్యంలో టీ షర్ట్స్ అందజేశారు. ఈ సందర్భంగా గ్రూప్ సభ్యుల ఆధ్వర్యంలో అశోక్ గుప్తాకు శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అని మిత్రులు అందరం కలిసి గజ్వేల్‌లో సూర్య నమస్కారం గ్రూప్ ఏర్పాటు చేసుకుని ప్రతిరోజు ఉదయం ఐదున్నర గంటలకు అందరం ఒక చోటుకు చేరుకొని వ్యాయామం చేస్తున్నమన్నారు. మన ఆరోగ్యం మన చేతుల్లో ఉంటుందని, ప్రతి ఒక్కరూ వ్యాయామం, నడక అలవర్చు కోవాలని అన్నారు. సుమారు పది సంవత్సరాలుగా సూర్య నమస్కారము గ్రూప్ సభ్యులు వ్యాయామం, కాలినడక, తదితర చేసి ఆరోగ్య పరిరక్షణకు కృషి చేస్తున్నారు. సుమారు 50 మంది వరకు నిత్యం వివిధ ప్రాంతాల్లో నివసించే సూర్య నమస్కారం బృందం సభ్యులు ముట్ రాజ్ పల్లి రోడ్డులో ఉన్న మహిళా భవనం వద్దకు చేరుకొని అక్కడ వ్యాయామాలు చేపడుతున్నారు. ఇందులో ఉపాధ్యాయులు, వ్యాపారులు, జర్నలిస్టులు, రైతులు, వివిధ పరిశ్రమలు పనిచేసే ఉద్యోగులు నిత్యం అక్కడికి చేరుకొని వ్యాయామం చేస్తున్నారు.

ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని కలిసిన కాంగ్రెస్ నేతలు



నవతెలంగాణ-వర్గల్

ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని ఆదివారం మండలంలోని గౌరారం వద్ద మాజీ ఎంపీపీ అధ్యక్షులు మోహన్ ఆధ్వర్యంలో వర్గల్ మండల కాంగ్రెస్ నేతలు మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ కీసర వెంకటేష్ ముదిరాజ్, ఎంపీటీసీ నీల శ్రీనివాస్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సహదేవ్ గౌడ్, తాళ్ళ భానుప్రసాద్ గౌడ్ తదితరులు ఉన్నారు.

హైదరాబాద్‌కు తరలిన కాంగ్రెస్ నాయకులు



నవ తెలంగాణ - సిద్దిపేట

నూతనంగా టీపీసీసీ అధ్యక్షులుగా నియామకమైన మహేష్ కుమార్ గౌడ్ ప్రమాణస్వీకరానికి గాంధీభవన్‌కు భారీ ఎత్తున బయలుదేరినట్లు కాంగ్రెస్ సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ తెలిపారు. ఆదివారం ఆయన జండా ఊపి వాహనాలను ప్రారంభించి మాట్లాడారు. టీపీసీసీ అధ్యక్షులుగా నియమితులైన మహేష్ కుమార్ ఎన్ఎస్‌యుఐ నుంచి అంచలంచలుగా ఎదిగి టీపీసీసీ అధ్యక్షులుగా నియంతలయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు అత్తు ఇమామ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కాలీముద్దీన్, బొమ్మల యాదగిరి, పూజల గోపి కృష్ణ, మంద పాండు, కొంగ సాంబమూర్తి, అలకుంట మహేందర్, కొత్త మహిపాల్ రెడ్డి, గియాసుద్దీన్, ఎర్ర మహేందర్, గుర్రం అంజి రెడ్డి, వాహబ్, అజమాత్, చంది అంజిరెడ్డి, మెరుగు రాజు, రాజేష్, కరుణాకర్ రెడ్డి, ఎర్ర బోలు రాజి రెడ్డి, కరుణాకర్, అశోక్, ప్రవీణ్, తదితరలు పాల్గొన్నారు.

బాదితున్ని పరామర్శించిన శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ-తొగుట

బైక్ ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాదితున్ని దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి పరామర్శించారు. శనివారం రాత్రి మండలంలోని వెంకట్రావుపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్య కర్త మస్కూరి కన్నేష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయాలయ్యాడు. యశోద హసూపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకుని వారిని పరా మర్శించారు. ఈ సందర్భంగా డాక్టర్ గారితో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు.

మార్కెట్ కమిటి ఛైర్మన్‌కు సన్మానం



నవతెలంగాణ జగదేవపూర్

జగదేవపూర్ మండల కేంద్రంలో నూతనంగా గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నూతనంగా ఎన్నికైన గొల్లపల్లి గ్రామానికి చెందిన వంటెరు నరేందర్ రెడ్డిని, మార్కెట్ కమిటీ డైరెక్టర్ హరనాథ్ గుప్త ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రవీందర్ రెడ్డిలను మండల ఆర్యవైశ్య సంఘము ఆధ్వర్యంలో ఘనంగా శాలువతో ఆదివారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుబ్బ శ్రీనివాస్ , మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు, సీనియర్ పాత్రికేయులు సయ్యద్ మునీర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అమర రాము, గల్ రెడ్డి, ఆర్య వైశ్యులు సంగం నాయకులు శేఖర్ గుప్త, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ విద్యావిధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం తిరస్కరించాలి

- పేదలను విద్యకు దూరం చేయడానికి యత్నం
- యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి కొడిపల్లి ప్రశాంత్ కుమార్



నవతెలంగాణ-చేర్యాల

జాతీయ విద్యావిధానం (ఎన్.ఈ.పీ) 2020ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తిరస్కరించాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి కొడిపల్లి ప్రశాంత్ కుమార్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఆదివారం ప్రశాంత్ కుమార్ విలేకరులతో మాట్లాడుతూ జాతీయ విద్యా విధానం 2020 పేరుతో కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా రాష్ట్రాల హక్కులను హరిస్తూ, రాజ్యాంగ విలువలను పాటించకుండా తెచ్చిన విధానాన్ని తెలంగాణ రాష్ట్రప్రభుత్వం తిరస్కరించాలన్నారు.కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఈ విద్యా విధానాన్ని తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తామని గాని, తిరస్కరిస్తున్నట్లుగాని అధికారికంగా ఇప్పటివరకు ప్రకటించలేదని, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ విద్యా విధానాన్ని వ్యతిరేకిస్తుండగా, తెలంగాణలో దాన్ని అమలు చేయపూనుకోవడం తగదన్నారు. జాతీయ విద్యా విధానం 2020 విద్యను ప్రైవేట్, కార్పొరేట్ శక్తులకు, విదేశీ సంస్థలకు అప్పగించి పేదలను విద్యకు దూరం చేయడానికి తీసుకువచ్చిన కార్యక్రమమన్నారు. ఎన్ఈపీ 2020 ని అమలు చేస్తే కేంద్రం నుంచి కొద్దిపాటి నిధులు వస్తాయని ఆశించి రాష్ట్ర ప్రభుత్వం అందుకు పూనుకుంటుందని భావిస్తున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలలు ప్రజల, పిల్లల తల్లిదండ్రుల నమ్మకాన్ని పొందలేక పోవడానికి ప్రధాన కారణమని, ప్రైవేటు పాఠశాలల్లో తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉంటుండగా ప్రభుత్వ పాఠశాలల్లో ఒక్కరూ లేదా ఇద్దరు ఉపాధ్యాయులతోనే చాలా వరకు పాఠశాల నిర్వహించ బడుతున్నాయన్నారు. ఈ పరిస్థితి మారటానికి అవసరమైన సంస్కరణల కోసం విద్యావేత్తలు, ఉపాధ్యాయ సంఘాలు, తల్లిదండ్రుల ప్రతినిధులతో చర్చించి తగిన విధానాలు రూపొందించాలని కోరారు. తద్వారా మాత్రమే ప్రైవేటు పాఠశాలల నుండి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలు ఆకర్షించగలుగుతారన్నారు. ఆ క్రమంలో అంగన్వాడీ కేంద్రాలకు నర్సరీ తరగతు లు ఒకటి నుండి మూడు తరగతులను అప్పగించాలనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆలోచన విరమించుకోవాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా విద్యా కమిషన్ ఏర్పాటు చేసిన సందర్భంగా ఈ విషయాలపై పూర్తిస్థాయిలో అధ్యయనం చేసి సానుకూల నిర్ణయం తీసుకోవాలని కోరారు.

త్వరలోనే గజ్వేల్- చేగుంట రూట్ బస్సు పునరుద్ధరణ



నవతెలంగాణ- రాయపోల్

గజ్వేల్ నుంచి సయ్యద్ నగర్, రామారం, గొల్లపల్లి, ఇందుప్రియాల్ గ్రామాల మీదుగా చేగుంట వరకు నడుపబడే బస్సును త్వరలోనే పునరుద్ధరించడానికి చర్యలు తీసుకుంటామని తొగుట సీఐ షేక్ లతీఫ్, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ డిపో మేనేజర్ పవన్ శర్మ అన్నారు. ఆదివారం రాయపోల్ మండలం సయ్యద్ నగర్, రామారం గ్రామాల నుంచి నిర్మాణంలో ఉన్న రోడ్డును పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గజ్వేల్ నుంచి సయ్యద్ నగర్, రామారం, గొల్లపల్లి, ఇందుప్రియాల్ గ్రామాల చేగుంట వరకు నడపబడే బస్సు గత కొన్ని నెలలుగా రాకపోకలు నిలిచిపోయిన కారణంగా కాలేజీకి వెళ్లడానికి బస్సు సౌకర్యం లేక విద్యార్థులు నానాఅవస్థలు పడుతున్నారని ఆవేదనతో రెండు రోజుల క్రిందట ఆయా గ్రామాల విద్యార్థులు, గ్రామస్థులు కాలేజీకి వెళ్లడానికి వడ్డేపల్లి గుర్రాలసోప వద్ద ధర్నా చేశారు. విషయం తెలుసుకున్న రాయపోల్ ఎస్సై రఘుపతి ధర్నా విరమింపజేసి, బస్సు సౌకర్యం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. దానిలో భాగంగానే తొగుట సిఐ లతీఫ్ ఆధ్వర్యంలో రాయపోల్ ఎస్సై, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ బస్సు డిపో మేనేజర్‌లతో కలిసి ఆయా గ్రామాలను సందర్శించి, జరుగుతున్న రోడ్డు పనులను పరిశీలించారు. వర్షాలు, రోడ్డు మరమ్మత్తుల కారణంగా నిలిచిపోయిన బస్సు రాకపోకలను రోడ్డు విస్తరణ పనులు జరుగుతూ, కంకర రెండు వరుసలలో వేసి ఉండడంతో తిరిగి పునరుద్ధరించాలని డిపో మేనేజర్‌కి సూచించారు. అదే క్రమంలో రోడ్డు కాంట్రాక్టర్‌తో మాట్లాడి, గుంతలు, మూల మలుపులు ఉన్నచోట రెండు రోజుల్లోగా కంకర వేసి, బస్సు ప్రయాణానికి అనుకూలంగా రోడ్డు తయారు చేయాలని కాంట్రాక్టర్‌కి సూచించారు. సిఐ సూచనలకు అనుగుణంగా డిపో మేనేజర్ స్పందిస్తూ వచ్చే 3 రోజులలోగా ఆయా గ్రామాల మీదుగా బస్సు రాకపోకలను పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారు. అదే విధంగా రామారం, గొల్లపల్లి, ఇందుప్రియాల్ గ్రామాల మధ్యలో రోడ్డుకు ఇరువైపులా గల చెట్ల కొమ్మలను ఆయా గ్రామాల పెద్దమనుషులు, గ్రామస్థుల సహకారంతో తొలగించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రఘుపతి, ఏడిఎం బాబు నాయక్, రోడ్డు కాంట్రాక్టర్ రమేష్ రావు, పోలీస్, ఆర్టీసీ సిబ్బంది ఆయా గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ముందస్తు కంటి పరీక్షలతో లోపాలు సవరించుకోవచ్చు



నవ తెలంగాణ-సిద్దిపేటఅర్బన్

కంటి పరీక్షలు తరచుగా చేయించుకోవడం ద్వారా కంటిచూపులో ఎలాంటి లోపాలు ఉన్నా ముందస్తుగా చికిత్స తీసుకోవడం ఎంతో మేలని డాక్టర్ మమత, బీఆర్ఎస్ నాయకులు భాస్కర్ గౌడ్ అన్నారు. సిద్దిపేట అర్బన్ మండలం నాంచార్ పల్లి గ్రామ ప్రభుత్వ పాఠశాలలో బీఆర్ఎస్ నాయకులు భాస్కర్ గౌడ్, మమతా హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా గ్రామ ప్రజలకు ఉచితంగా కంటి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. 93 మందికి పరీక్షలు నిర్వహించగా 55 మందికి అద్దాలు రెఫర్ చేశారు. చుక్కల మందు ఉచితంగా ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతోనే గ్రామంలో ఉచితంగా వైద్య శిబిరం నిర్వహించామన్నారు. ఆర్థిక స్తోమత లేని వారికి సిద్దిపేటలోని తమ ఆసుపత్రిలో ఉచితంగా శస్త్ర చికిత్సలు కూడా నిర్వహిస్తామని, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ తాము పిలవగానే గ్రామానికి వచ్చి ప్రజలందరికీ ఉచితంగా వైద్యం అందించినందుకు వైద్యులకు సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బబ్బురు భిక్షపతి పాల్గొన్నారు.

ఉచిత ఆరోగ్య శిబిరం విజయవంతం





నవ తెలంగాణ-సిద్దిపేట

20వ వార్డ్‌లో ఉచిత ఆరోగ్య శిబిరం విజయవంతం అయిందని వార్డు కౌన్సిలర్ రియాజుద్దీన్ తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ విజయ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారు మహిళల కోసం ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని, వార్డు ప్రజలకు క్షేమం కోసం తాను విజయ హాస్పిటల్ సిబ్బందితో మాట్లాడి ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. డా.. సి ఎచ్. సిందూరి గత పది సంవత్సరాల నుండి గైనకాలజీలో అనుభవం ఉన్నవారని, వారి చేత వార్డు మహిళలకు చికిత్స చేయడం జరిగిందని తెలిపారు. డాక్టర్ ని శాలువతో సత్కరిం చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ - సిద్దిపేట

పట్టణ భరత్ నగర్‌లో శ్రీ నీలకంఠ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత దంత వైద్య శిబిరాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ కడవేరుగు మంజుల రాజనర్సు ప్రారంభించారు. నీలకంఠ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్ కడవేరుగు శ్రీకాంత్ మాట్లాడుతూ పట్టణ ప్రజలందరూ ఇట్టి ఉచిత దంత వైద్య శిబిరానికి మంచి స్పందన వచ్చిందన్నారు. పరీక్షలు నిర్వహించిన వారందరికీ ఉచితంగా మందులను అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ రాజనర్సు, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

గణేష్ నిమజ్జనానికి చెరువు కట్టపై విద్యుత్ దీపాలు ఏర్పాటు



నవ తెలంగాణ- రాయపోల్

గణేష్ నవరాత్రులు సందర్భంగా గ్రామాలలో నిమజ్జనానికి చెరువుల వద్ద ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారు. ఇందులో భాగంగానే బేగంపేట గ్రామంలో పెద్ద చెరువు కట్టపై విద్యుత్ దీపాలు సొంత నిధులతో ఏర్పాటు చేయడం జరుగుతుందని బిజెపి ఎస్సీ మోర్చ మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ మంకిడి స్వామి తెలిపారు. ఆదివారం రాయపోల్ మండలం బేగంపేట గ్రామంలో పెద్ద చెరువు కట్టపై మంకిడి స్వామి విద్యుత్ దీపాలను ఏర్పాటు చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలను గణేష్ మండపాల నిర్వహకులు, భక్తులు శాంతియుత వాతావరణంలో ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు. గణేష్ నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వాహకులు శోభాయాత్ర నిర్వహించుకోవాలన్నారు. గణేష్ మండపాల నుంచి నిమజ్జనం చేసే చెరువు వరకు శోభాయాత్ర కొనసాగడానికి అవసరమైన ఏర్పాట్లను సరిచూసుకోవాలని విద్యుత్ తీగలు, చెట్లు లాంటివి రోడ్డుకి అడ్డంగా అన్న ప్రాంతాలలో జాగ్రత్తగా వెళ్లాలని తెలిపారు. సాయంత్రం వేళలో శోభయాత్ర తొందరగా ప్రారంభించి నిమజ్జనం త్వరగా పూర్తి అయ్యేటట్లు చూసుకోవాలన్నారు. గ్రామంలో గణేష్ నిమజ్జనానికి చెరువుల వద్ద అధికారులు బారికెట్లు, విద్యుత్ దీపాలను ఏర్పాటు చేస్తున్నారని బేగంపేట గ్రామంలో తమ సొంత నిధులతో విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు.

వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో ఇంజనీర్స్ డే



నవ తెలంగాణ-సిద్దిపేట

వాసవి క్లబ్ వనిత ఆధ్వర్యంలో ఇంజనీర్స్ డే పురస్కరించుకొని రహదారులు, భవనముల శాఖ అధికారు లను సన్మానించినట్లు క్లబ్ అధ్యక్షురాలు వాణి తెలిపారు. ఆదివారం ఆమె మాట్లాడుతూ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బలరామకృష్ణ, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ చేపూరి శ్రీనివాస్, దుబాసి అన్నయ్య, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మురళి, సూపరింటెండెంట్ సాయిబాబాలకు జ్ఞాపిక అందించి, ఘనంగా సన్మానించినట్లు తెలిపారు. భారత ఇంజనీర్ పితామహుడు మోక్ష గుండం విశ్వేశ్వరయ్య చేసిన సేవలకు గుర్తుగా ఆయన జయంతి రోజైన సెప్టెంబర్ 15 ఇంజనీర్స్ డే గా నిర్వహిస్తారన్నారనీ, నూతన ఆలోచనలతో మానవాళికి ఎంతో సాయం చేస్తాన్న ఇంజనీర్లకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ సభ్యులు వీరేశం తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ క్రీడా పోటీలలో విజయం సాధించిన గబ్బర్ సింగ్ టీం



నవతెలంగాణ-చేర్యాల

పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు సందర్భంగా చేర్యాల మండల కేంద్రంలో నాలుగు రోజులుగా నిర్వహించిన క్రికెట్ పోటీలు శనివారం రాత్రి ముగిశాయి. పోటీలలో ఆరు టీమ్‌లు తలపడగా గబ్బర్ సింగ్ టీమ్ విజయం సాధించినట్లు నిర్వాహకులు తెలిపారు. గబ్బర్ సింగ్ టీంకు నిర్వాహకులు కప్పును అందజేశారు. అనంతరం పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు బుట్టి హరీష్ మాట్లాడుతూ తమ అభిమాన హీరో పవన్ కళ్యాణ్ పుట్టినరోజున క్రీడా పోటీలు నిర్వహించడం చాలా సంతోషాన్ని కలిగించిందన్నారు. ఈ సందర్భంగా క్రీడాకారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎండి. అన్వర్, నాని, కర్ణాకర్,నిమ్మ రాజీవ్ రెడ్డి, కోణం నర్సింహులు, పిల్లి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలి

- సీఐటీయూ నాయకులు వెంకటాచారి



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ పట్టణంలో ఉన్న మల్లన్న నిర్వాసితుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ గజ్వేల్ నాయకులు వెంకటాచారి కోరారు. 18 సంవత్సరాలు నిండిన వారికి ప్లాట్లు, పరిహారం ఐదు లక్షలు పరిహారం అందించాలని ఆయన కోరారు. రెవెన్యూ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి నిర్వాసితుల సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. గత నాలుగు సంవత్సరాల నుంచి అధికారుల చుట్టూ తిరిగినా ఫలితం లేకపోతుందని ఆయన చెప్పారు. నిర్వాసితులకు పూర్తిగా పరిహారం ప్యాకేజీ ఇతర సౌకర్యాలు కల్పించకుండా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో ఉన్న నిర్వాసితులను రెవెన్యూ అధికారులు ఖాళీ చేయాలని బెదిరింపులకు గురి చేస్తున్నారన్నారు. ఎట్టి పరిస్థితుల్లో ప్యాకేజీ వచ్చేవరకు తాము డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఖాళీ చేయలేమన్నారు. భూములు, ఇండ్లు కోల్పోయామన్నారు. గత ప్రభుత్వం పట్టించుకోలేదని ఈ ప్రభుత్వం అదే దుస్థితిలో ఉందని ఎన్నికల ముందు సీఎం రేవంత్ రెడ్డి అన్ని సమస్యలు తీరుస్తామని హామీ ఇచ్చినట్లు ఆయన గుర్తు చేశారు. అంతేకాకుండా నిర్వాసితుల కోసం నిర్మించిన మల్లన్న సాగర్ కాలనీలో అనేక సమస్యలు ఉన్నాయని వాటిని పరిష్కరించాలని ఆయన కోరారు.

వరుసగా వాహనాలు ఢీ, ఒకరికి గాయాలు



నవ తెలంగాణ-కొండపాక

కొండపాక మండలం దుద్దెడ శివారులో రాజీవ్ రహదారిపై ఒకదానికొకటి వాహనాలు వరుసగా ఢీకొట్టుకున్నాయి. దాంతో వాహనాలు ధ్వంసమయ్యాయి. కాగా ఒకరికి స్వల్ప గాయాలైన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి హైదరాబాదు నుంచి సిద్దిపేటకు వెళ్తున్న కారు దుద్దెడ శివారులో సడన్ బ్రేక్ వేగా వెనకనే ఉన్న కారు ముందు కారుకు ఢీ కొట్టి డివైడర్‌కు అటువైపు రోడ్డుకు దూసుకెళ్లి హైదరాబాద్ వైపు వెళ్తున్న బస్సును కొట్టింది. ఇది గమనించిన బస్సు డ్రైవర్ పక్కకు తీసుకుంటుండగా బస్సు పక్కనే ఆటోకు ఢీ కొట్టింది. ఆటో ఆ పక్కన ఉన్న మోటార్ సైకిల్ కు ఢీ కొట్టింది. ఇలా వరుస వాహనాలు ఢీ కొట్టుకోవడంతో రెండు కార్లు ధ్వంసం అయ్యాయి. కారులో ఉన్న ఒకరికి స్వల్ప గాయాలయ్యాయి. టోల్ ప్లాజా అంబులెన్స్ సిబ్బంది ప్రథమ చికిత్స చేసి సిద్దిపేట ఆస్పత్రికి తరలించారు.

శాంతియుతంగా నిమజ్జనం జరగాలి

- గజ్వేల్ బీఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి ప్రతాప్ రెడ్డి



నవ తెలంగాణ- గజ్వేల్

శాంతియుతంగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో వినాయక నిమజ్జనం జరగాలని బీ ఆర్ ఎస్ పార్టీ గజ్వేల్ ఇంచార్జి వంటేరు ప్రతాప్ రెడ్డి ప్రజలను కోరారు. ఆదివారం గజ్వేల్ పట్టణంలో పలు గణనాథుల వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో అనేక వార్డులో వినాయక మండపాలను ఏర్పాటు చేసుకున్నారని అయితే నిమజ్జనం ప్రశాంతంగా శాంతియుతంగా నిర్వహించుకోవాలని ఆయన కోరారు. గజ్వేల్ నియోజకవర్గం లో ప్రతి ఏటా వినాయక నిమజ్జం ప్రశాంతంగా జరుగుతుందని ఆయన గుర్తు చేశారు. పోలీసులకు పూర్తిగా సహకరించాలని డీజే ఇతర సౌండ్లతో ప్రజలకు ఇబ్బందులు పెట్టవద్దని సకాలంలో చెరువులో వినాయకులు నిమజ్జనం చేసుకొని ఇంటికి చేరుకోవాలని ఆయన కోరారు. అంతేకాకుండా చిన్నపిల్లలను చెరువుల వద్దకు తీసుకుపోవద్దని ఆయన కోరారు. తొమ్మిది రోజులుగా గజ్వేల్ నియోజకవర్గంలో అనేక చోట్ల అన్నదాన కార్యక్రమంలో పాల్గొనాలని రానున్న కాలంలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావాలని విఘ్నేశ్వరుని కోరుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. కెసిఆర్ నాయకత్వంలో రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని ఆయన చెప్పారు. హరీష్ రావు నాయకత్వంలో సిద్దిపేట జిల్లా లో స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అన్ని స్థానాలను గెలుచుకుంటుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిల్ సభ్యులు గుంటుకు శిరీష రాజు, చందన రవీందర్, మాజీ డైరెక్టర్ గోలి సంతోష్, పార్టీ నాయకులు స్వామి చారి, హనుమంత రెడ్డి, చిట్యాల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్‌పై పట్టు సాధించాలి

- మెదక్ ఎంపీ రఘునందన్ రావు



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పై బీజేపీ పట్టు సాధించాలని మెదక్ పార్లమెంటు సభ్యులు రఘునందన్ రావు అన్నారు. ఆదివారం గజ్వేల్ పట్టణంలో ఓ ప్రైవేట్ కార్యక్రమానికి హాజరై ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉండాలని ఆయన కార్యకర్తలకు సూచించారు. గజ్వేల్ నియోజకవర్గం లో ఎంపీపీ, జెడ్పిటిసి, ఎంపీటీసీ, గ్రామపంచాయతీలో పెద్దపీట వేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఇప్పటి నుండే గ్రామాల్లో కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు ప్రచారం చేసి ప్రజలకు చేరువ కావాలని ఆయన సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలపై ఎప్పటికప్పుడు స్పందించాలని ఆయన కోరారు. ఆరు గ్యారెంటీ పథకాల్లో ఎన్ని అమలు చేశారో ఎన్ని అమలు చేయాలో ప్రజలకు వివరించాలని ఆయన కార్యకర్తలకు సూచించారు. ఇంకా ఈ కార్యక్రమంలో గజ్వేల్ మండలం బిజెపి ఉపాధ్యక్షులు బారు అరవిందు పలువురు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.